సమావేశము - VI
వాల్యూము - II
నెం. 3

వెల : రూ. 15-00
26 డిసెంబర్, 2016
సోమవారం,
(శక సం. 1938,
మార్గశిరం - 13)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం :<br>1. ప్రత్యేక ప్రస్తావనలు<br>2. వాయిదా తీర్మాన తిరస్కరణ | ... | 18 |
| III. | లఘు చర్చ :<br>కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్‌పై స్వల్ప వ్యవధి గురించి. | ... | 19 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – ఎనిమిదవ రోజు)

## సోమవారం, డిసెంబర్ 26, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులందరికీ నమస్కారం, సభకి స్వాగతం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం.

### I. ప్రశ్నోత్తరాలు

ప్రశ్న నెం.1432, 1514 సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం.1640.

FUNCTIONING OF COMMISSIONERATE FOR MINORITY WELFARE

Q.No.1640 (73)

Sri Karne Prabhakar, MLC:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:-

(a) Whether there is any proposal to regularize the construction of houses to Assigned Lands.

(b) The extent of Assigned Lands in which houses have been constructed in Hyderabad City by the poor people; and

(c) Whether the said constructions have been regularized; and

(d) If so, the details thereof?

MINISTER FOR FINANCE (DEPUTIZING HON'BLE DEPUTY CHIEF MINISTER (REVENUE) (SRI ETELA RAJENDER):- (a) No Sir

(b) Nil Sir

(c) Does not arise

(d) Does not arise

శ్రీ డి. రాజేశ్వర్ రావు : (నామినేటెడ్) అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అసైన్డ్ భూములను వెనుకబడిన తరగతులకు ఇవ్వడం జరిగింది. వాటన్నింటిని రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ పేరుతో వారికి ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఒకప్పుడు వారికి ఇచ్చిన ఈ భూములు ఇప్పుడు పట్టణ ఏరియాల క్రింద వచ్చాయి. నామినల్ రేటు కట్టయినా గాని వారికి ఆ భూములను ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ప్రత్యేకంగా తమరిని కోరేదేమంటే, జి.ఓ. నెం.58, 59 లో జి.ఓ. నెం.58 క్లియర్ చేశారు. జి.ఓ నెం.59లో జిల్లా ఆర్‌డిఓ గారు క్లియర్ చేసి పంపడం జరిగిందని, డేటా ఫీడింగ్‌లో కొంచెం పొరపాటు జరిగిందని అన్నారు. 59 జి.ఓలో అప్పు తీసుకొచ్చి డబ్బులన్నీ కట్టారు. కాబట్టి వాటిని రెగ్యులరైజ్ చేసి వెంటనే వారికి ప్రభుత్వం పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి :(ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో ఉన్న అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయడానికి ఎల్‌ఆర్‌ఎస్, బిఆర్‌ఎస్ పథకాలను ప్రవేశ పెట్టారు. కానీ గ్రామీణ ప్రాంతాలలోని అసైన్డ్ భూములను గతంలో చాలా మంది పట్టాలు చేసుకున్నారు. దానికనుగుణంగా ఇండ్ల నిర్మాణం పూర్తయింది. ఇండ్ల నిర్మాణం అయిన తర్వాత భూమి రెగ్యులరైజ్ కాలేదు. కాబట్టి అక్రమంగా కట్టారని గ్రామస్థులందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏ విధంగానైతే పట్టణప్రాంతాలలోని అసైన్డ్ భూములను ఎల్‌ఆర్‌ఎస్, బిఆర్‌ఎస్ పథకాల ద్వారా రెగ్యులరైజ్ చేస్తున్నారో, అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలోని అసైన్డ్ భూములను కూడా రెగ్యులరైజ్ చేసే విధానాన్ని ప్రవేశపెట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నదా అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి :(శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, జి.ఓ. నెం. 58, 59 ప్రకారం స్టేటస్ రిపోర్ట్‌లో ఎన్ని

భూములు, ఏ ఏ ఏరియాలలో రెగ్యులరైజ్ అయినాయి, డీవియేషన్స్ ఎక్కడ జరిగినాయి? అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఇంకొక విషయమేమంటే ఖమ్మం జిల్లాలో గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎన్నుకోబడి, ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చేరిన పువ్వాడ అజయ్ కుమార్‌గారు 11,000 గజాల స్థలంలో 'మమతా మెడికల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్' పేరుతో దరఖాస్తు పెట్టుకుంటే జి.ఓ. 59 ప్రకారం రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అది ఓపెన్ ఎన్ఎస్‌పి ల్యాండ్ డబుల్ బెడ్‌రూమ్ కొరకు ఉపయోగించే భూమి.

ఆ భూమికి సంబంధించి జాయింట్ కలెక్టర్ గారు స్వయంగా హైదరాబాద్‌కి వచ్చి రెగ్యులరైజ్ చేయించుకోవడం జరిగింది. దానికి సంబంధించిన డాక్యుమెంట్లను హౌస్ నాలెడ్జ్‌లో పెడతాను. దానిమీద హౌస్ కమిటీ వేసి, సమగ్ర దర్యాప్తు జరపాలి. ఈ 11,000 గజాల స్థలం దాదాపు రూ.30.00 కోట్లు వరకు ఉంటుంది. అలాగే లోకల్ ఎంపి గారికి సంబంధించిన క్యాంపు ఆఫీస్ ఉంది. అది కూడా ఎన్ఎస్‌పి ల్యాండ్. నిరూపయోగంగా ఉందని ఒక క్లాజు పెట్టి నేను ఈ పార్టీలో చేరినట్లయితే బెనిఫిట్ ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ 11,000 గజాల స్థలాన్ని 'మమతా మెడికల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్' పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. దీని గురించి కోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. దీనిని తక్షణమే రద్దు చేసి, అక్కడ ఉన్నటువంటి సిపిఐ పార్టీ పేరు మీద పిటిషన్ వేసి, పేద ప్రజలకు ఆ భూమిని ఇళ్ల స్థలాల కోసం ఇవ్వమని కోరుతున్నాను.

ఇన్ని వేల గజాల స్థలాన్ని 'మమతా మెడికల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్' కి ఇవ్వాల్సిన అవసరం ఎందుకొచ్చింది? ఈ స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించుకున్నారని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇది ప్రజల సొమ్ము. ఈ స్థలం ఎన్ఎస్‌పి ల్యాండ్‌కి సంబంధించినదని గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు చీఫ్ సెక్రటరీ గారికి నోటీస్ ఇచ్చాము. ఈ ఇష్యూ కోర్టులోకి వెళ్లక ముందే వారికి నోటీస్ ఇవ్వడం జరిగింది. దీనిమీద ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి, నిరు పేదలకు ఇళ్ల స్థలాల కొరకు డబుల్ బెడ్ రూమ్ పథకం క్రింద ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) అధ్యక్షా, అసైన్డ్ భూములకు సంబంధించిన విషయంలో కొంత వరకు గందరగోళం కన్పిస్తోంది. వేరే వేరే స్థలాల్లో అసైన్డ్ భూములున్నాయి. ఉదాహరణగా ఒక ఇష్యూ గురించి తమరి ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తాను. ఎల్‌బి నగర్‌లోని నాగోల్‌లో సర్వే నెం.96, 101లో 86 ఎకరాలు అసైన్డ్ భూములున్నాయి. అయితే ఈ భూమిని 1961-62 సంవత్సరంలో మధ్య తరగతి వారికి పంపిణీ చేశారు.

1963-64 సంవత్సరంలో జమాబందిలో వారికి హక్కులను కల్పిస్తూ 1950 లావని రూల్స్ 9(జి) ప్రకారం వారు అమ్ముకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, 1966-67 సంవత్సరంలో ఎమ్ఆర్ఓ గారు ఆ భూమికి లేఅవుట్‌గా అనుమతిచ్చారు. నేను చెప్పేదేమిటంటే, ఆ అసైన్డ్ భూములను అమ్మేది, కొనేది లేదని 1977 పిఓటి చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

కానీ 1961-62 సంవత్సరంలో పంపిణీ జరిగితే, 1950 లావని రూల్స్ 9(జి) ప్రకారం సర్వే నెం.96, 101లో 1977 సంవత్సరం నుండి 2002 సంవత్సరం వరకు అమ్మకాలు, కొనుగోలు రిజిస్ట్రేషన్స్ జరిగాయి. కానీ 2002 సంవత్సరం నుండి ఇప్పటి వరకు మొత్తం ఆగిపోయింది. అయితే, అక్కడ మధ్య తరగతి వారు, రిటైర్ అయిన ఉద్యోగులు ఇళ్లు కట్టుకొని నివసిస్తున్నారు. ఆ స్థలంలో దాదాపు 400 కుటుంబాలు నిద్రలేని రోజులు గడుపుతున్నారు. దీనికి సంబంధించి వివరాలను గౌరవ మంత్రి గారికి సమర్పిస్తాను. కాబట్టి వారి విషయంలో న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ ప్రశ్న హైదరాబాద్‌కి సంబంధించిన ప్రశ్న. గౌరవ సభ్యులు రక రకాల ప్రశ్నలు అడిగారు. ఇన్ని సంవత్సరాల చరిత్రలో హైదరాబాద్‌లో కేవలం ఇండ్ల స్థలాల కొరకే ఇచ్చాము తప్ప, వ్యవసాయ పరంగా మాత్రం అసైన్డ్ భూములను ఎక్కడా, ఎవరికీ ఇవ్వలేదు. ఆ వివరాలు అప్పటి నుండి ఇప్పటి వరకు 12,638 మంది ఎస్సీలకు 97.21 ఎకరాలు, 2,771 మంది ఎస్టీలకు 28.03 ఎకరాలు, 14,694 మంది బీసిలకు 92.34 ఎకరాలు, 4,250 మంది ఓసిలకు 37.20 ఎకరాలు, 6,040 మంది మైనారిటీలకు 35 ఎకరాలు మొత్తం 40,393 మందికి 291 ఎకరాల భూమిని ఇళ్ల కొరకే ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందులో ఓసిలకు కూడా కొంత వరకు ఇవ్వడం జరిగింది. ఇంకా వారికి డిటేయిల్డ్‌గా కావాలంటే మండలాల వారీగా ఎవరెవరికీ ఎంత ఇచ్చామో, ఆ వివరాలన్నీ సబ్‌మిట్ చేయడం జరుగుతుంది. చాలా పెద్ద లెక్కలున్నాయి.

అదే విధంగా, ఖమ్మం జిల్లాలో 'మమతా మెడికల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్' గురించి గౌరవ సభ్యులు అడిగారు. దాని గురించి తప్పకుండా పరిశీలన చేసిన తదుపరి తెలియజేస్తాం. అలాగే శ్రీ కర్నె ప్రభాకర్ గారు నాగోల్‌లో సర్వే నెం.96, 101 కి సంబంధించిన ప్రశ్న అడిగారు. నిజానికి ఈ ప్రశ్నకి సంబంధం లేదు. దానికి సంబంధించిన సమాచారం కూడా తప్పకుండా గౌరవ సభ్యులకు అందజేస్తాం.

అలాగే ఎల్‌ఆర్‌ఎస్, బిఆర్‌ఎస్ పథకాలు కేవలం పట్టణాలకు సంబంధించిన అంశం తప్ప, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన అంశం కాదు. అదే విధంగా 58, 59 నెంబరు జి.ఓ.లకు సంబంధించి ఒక చారిత్రాత్మకమైనటువంటి గొప్ప నిర్ణయం. ఎందుకంటే, అనేక సంవత్సరాలుగా ఆ భూముల్లో గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారికి లోన్లు రాక, ఆపద వచ్చినప్పుడు అమ్ముకోవడానికి ఆస్కారం లేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి సందర్భంలో వారికి హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యంతో జి.ఓ. నెం. 58 ద్వారా దాదాపు లక్ష మంది పై చిలుకు లబ్ధిదారులకు హక్కులు కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరిగింది.

అదేవిధంగా జి.ఓ. 59 క్రింద అనేక మందికి ఇప్పటికే రెగ్యులరైజ్ చేయడం జరిగింది. దాన్ని నార్మ్స్, రూల్స్ ప్రకారంగా ఎక్కడా కూడా డీవియేట్ కాకుండా చూస్తాం. ఇంకా అనేక దరఖాస్తులను పరిశీలించవలసిన అవసరముంది. అనేక దరఖాస్తులకు అబ్జెక్షన్స్ కూడా బయటి నుండి వస్తున్న సందర్భంలో డిటేయిల్డ్‌గా ఎంక్వైరీ చేసి, పూర్తి చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, నేను అసైన్డ్ భూములకు సంబంధించి వివరాలు అడిగిన మాట వాస్తవమే. దానితోపాటు అసైన్డ్ భూముల పంపిణీ తరువాత జరిగిన గందరగోళానికి సంబంధించిన ఒక ఉదాహరణ చెప్పాను. మనం అసైన్డ్ భూమి ఇచ్చిన తరువాత లేఅవుట్ జరిగిన తరువాత ప్రభుత్వమే రోడ్లు వేసింది, డ్రైనేజి కట్టింది, లైట్లు పంపిణీ చేసింది. వారు అక్కడ గుడిసెలు, రేకులషెడ్లు వేసుకొని నివసిస్తున్నామని అంటున్నారు. కానీ, అక్కడ అద్భుతమైనటువంటి ఇళ్లు కట్టుకున్నారు. వాటిని రెగ్యులరైజ్ చేసి ట్యాక్స్ వసూలు చేసినట్లయితే ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తుంది. దయచేసి వాళ్ల సమస్యలను పరిశీలించి, పరిష్కరించమని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :(శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, రెవెన్యూశాఖ మంత్రి గారు ఆబ్సెంట్ అయ్యారు కాబట్టి వారి బదులు ఆర్థికశాఖ మంత్రి గారు జవాబిస్తున్నారు. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు జి.ఓ. నెం.58, 59 గురించి మాట్లాడారు. జి.ఓ.నెం.58 గురించి ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ జి.ఓ. నెం.59 లో ఉన్న 11,000 గజాల స్థలాన్ని ఒక వ్యక్తి పేరు మీద రెగ్యులరైజ్ చేయడం ఎంత వరకు సమంజసం? ఆ వ్యక్తి పేరు చెప్పకూడదని నోటీసులో ఉంది కాబట్టి ఖమ్మంలో ఉన్న ఆ స్థలాన్ని ప్రభుత్వం తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కొరకు ఉపయోగిస్తే బాగుంటుంది. కాబట్టి దీనిమీద విజిలెన్స్ ఎంక్వైరీ అయినా వేయండి లేదా హౌస్ కమిటీ అయినా పెట్టి అందరి సలహాలు, సూచనలు తీసుకున్నట్లయితే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ ప్రశ్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించినది. వారు వేసే ప్రశ్న దీనికి సంబంధం లేని ప్రశ్న. అయినా, గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు కోరినట్లు, తెలంగాణ ప్రభుత్వం పేదల అవసరాలు తీర్చడం కోసమే ఉంది కాబట్టి, ఆ సమస్యను సానుకూలంగా పరిశీలించి, తప్పకుండా న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రెండవది – 'మమతా మెడికల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్' కి సంబంధించిన వివరాలు నా దగ్గర లేవు. ఆ ఇష్యూ కోర్టు పరిధిలో ఉందని నాకు అర్థమవుతోంది. దానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి, గౌరవ సభ్యులకు పంపించే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఒక్కొక్క ప్రశ్న మీద అర్థగంట వరకు మాట్లాడుతామంటే కాదు. గౌరవ మంత్రి గారు ఒక్కసారి కాదు రెండు సార్లు సమాధానమిచ్చారు. ఇంకా దానిమీద మాట్లాడటానికి మీకు అవకాశముండదు. దయచేసి సభ్యులందరూ సహకరించాలి.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, వారు సీనియర్ సభ్యులు. ఆ ఇష్యూ హైదరాబాద్‌కి సంబంధించిన అసైన్డ్ భూముల ప్రశ్న. వారు ఆ ఇష్యూను చాలా గంభీరమైనదిగా భావిస్తున్నారు కాబట్టి ఇంకో ప్రశ్న రూపంలో ఇమ్మని చెప్పండి. పూర్తి సమాచారం సభ ముందు ఉంచే విధంగా ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: ప్రశ్న వేసే హక్కు మాకు లేదా? అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు సమాధానం తెప్పించిన తరువాత మీరు రుజువు చేయండి. సమాధానమైతే రానివ్వండి. దయచేసి సభ్యులు ఒక విషయం గమనించాలి. మంత్రిగారు ఖమ్మంలో జరిగిన సంఘటన విషయాలకు సంబంధించిన నివేదికలను తెప్పించి సభకు సమర్పిస్తామన్నారు. అది హామీ కాకపోతే ఇంకేమిటి? ఆయన చెప్పారు కాబట్టి, మంత్రిగారి మీద, సభ మీద గౌరవం ఉంచి నాయకులు సహకరించాలి. ఇంతకన్నా నేను ఏమీ చెప్పలేను.

## విజయ డెయిరీ విస్తరణ

ప్రశ్న నెం.1589(74)

సర్వశ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు, డా॥ మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) విజయ డెయిరీని విస్తరింపచేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌ.న పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి (నామినేటెడ్) అధ్యక్షా, మన రాష్ట్రంలోని ప్రజలకు పాలు ఎంత అవసరమంటే ప్రతి ఇంట్లో పాలు లేకుండా రోజు గడవదు. అందులో ఒక లీటరా, మూడు లీటర్లా అనేది వాళ్ళ వాళ్ళ ఆర్థిక పరిస్థితిని బట్టి, పిల్లలను బట్టి ఆధారపడి ఉంటుంది. అధ్యక్షా, తమ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే, మన తెలంగాణ ప్రభుత్వం లీటరుకు నాలుగు రూపాయల చొప్పున ఇన్సెంటివ్ ఇచ్చి, పాల అభివృద్ధి కొరకు చాలా మంచి పథకమును తీసుకొచ్చింది. వ్యవసాయదారులకు ఒకసారి పంట వేయడం మొదలు పెడితే, వాళ్ళకి ఖర్చులే తప్ప మిగిలేది ఏమీ ఉండదు. డెయిరీ వలన కనీసం 15 రోజులకు ఒకసారి అయినా ఎంతో కొంత ఆదాయం వచ్చి, వాళ్ళ పనులు పూర్తి అవుతాయి. అయితే, హెరిటేజ్ పాల సరఫరాను తమిళనాడు, కేరళ, బెంగుళూరులో బంద్ చేశారు. బహుశా ప్రిజర్వేటివ్స్ పర్మిటెడ్ కెమికల్స్ వాడడం లేదేమో. ఆ పాలను పరీక్ష చేసి, బంద్ చేసి ఉంటారు.

మన రాష్ట్రంలో కూడా చాలా డెయిరీ ఫామ్స్ వస్తున్నాయి. వాళ్ళే పాశ్చరైజ్ చేసి, ప్రిజర్వేటివ్స్ కలిపి అమ్ముతున్నారు. ఆ పాలల్లో కూడా పర్మినెంట్ ప్రిజర్వేటివ్స్ కలుపుతున్నారా, లేక వేరే కెమికల్స్ కలుపుతున్నారా లేదా అనే దానికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ ఏమైనా చేస్తున్నారా లేదా వాటన్నింటిని పరిశీలించి, నాణ్యమైన పాలను ప్రజలకు అందించే ఏర్పాట్లను ఈ ప్రభుత్వం ఏమైనా చేస్తుందా, లేదా అని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, శ్రీ నారదాసు లక్ష్మణరావుగారికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. చక్కగా నిండుగా నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలి. గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పే ముందు ఒక విషయాన్ని తమ ద్వారా మనవి చేయదలచుకున్నాను. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయ డెయిరీ విస్తరణకు సంబంధించి ఒక నోటీసు ఇచ్చింది. A.P.T.D.C. Federation 'Seize & Desist Notice' ఇచ్చింది. ఇంకా ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? వాళ్ళ భాష ఎంత అన్యాయంగా ఉందంటే, 'Stop usage of its registered Trademark 'Vijaya' and 'Cow' logo for marking latter product encroaching upon our statutory and common law rights'. అని ఒక పదజాలం ఏమిటి? విజయ డెయిరీ లోగోను ఉపయోగించకూడదు. విజయ డెయిరీకి సంబంధించిన ఆవు బొమ్మ కానీ, పేరు కానీ ఉపయోగించకూడదన్న మాట వాస్తవమా? వాస్తవమయితే తెలంగాణా ప్రభుత్వం యొక్క స్టాండ్ ఏమిటి? ఆ తరువాత దీనికి సంబంధించి నిపుణుల కమిటి ముందు మీరు పెట్టిన అంశాలకు ఆ కమిటీ ఏం చెప్పింది? మరొక అంశం ఏమిటంటే భవిష్యత్తులో ఆ పాల ధరను మరింత పెంచే అవకాశం ఉందా? మరొకటి విజయ పేరుతో మరికొంతమంది నకిలీ లోగో పెట్టి అమ్ముతున్నారు, అది వాస్తవమా, కాదా? వాటిపైన తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : సప్లిమెంటరీలో ఒక ప్రశ్న ఉంటుంది. మంత్రిగారు ఒక్క నిముషం. క్షమించండి ప్లీజ్.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! یہ بہت important subject ہے۔ ہمارے پاس dairy کا business آج کل تلنگانہ میں بہت زیادہ ہے۔ produce ہے، dairy and dairy products کا جو اس میں ملاوٹ adultrated milk آج مارکٹ میں ہے اس problem کو آپ tackle کرنے کے لئے وہاں پر آپ کے پاس کیا mechanism ہے، regular testing randomly کرتی ہے، samples اٹھا کر آپ testing کرتے ہیں یا نہیں کرتے؟ یہ صرف وجیا ڈیری کا مسئلہ نہیں ہے، یہاں پر جتنے dairies چل رہے ہیں ہمیں معلوم ہے کہ یہ جو ہارمونز inject کرتے ہیں تاکہ گائے سے زیادہ سے زیادہ دودھ نکالا جا سکے تو یہ تمام چیزیں this is adversely affecting the generation which is going to come in our State. یہ بہت ہی اہم چیز ہے اس پر آپ کس طرح سے کنٹرول کریں گے، کتنے labs یہاں تلنگانہ میں available ہیں؟ کتنی frequently اس کو test کرتے ہیں؟ آپ کے ذریعے منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں۔

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు ఈ విషయాలను హెల్త్ డిపార్టుమెంట్ చూస్తుంది. అయితే, ఆల్‌రెడీ మనకు వచ్చిన ఫిర్యాదులపై క్వాలిటీ కంట్రోల్, హెల్త్

డిపార్టుమెంటు వారు తరచూ పరీక్షలు చేస్తూ ఉంటారు. వాటిల్లో లోపాలుంటే తప్పకుండా మా దృష్టికి తీసుకువస్తే, తగిన చర్యలు తీసుకుంటాము. మేము ఆ విషయాలను కూడా క్వాలిటీ కంట్రోల్‌కు వ్రాసి, ఫుడ్ సేఫ్టీ కమీషనర్ ఆధ్వర్యంలో ఇవన్నీ జరుగుతాయి.

విజయ డెయిరీ విషయంలో మన మిత్రులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడినట్లు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా విజయ డెయిరీకి సంబంధించిన అమ్మకాలు రెండు తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్నాయి. కానీ, వాటికి సంబంధించి నోటీసులు ఇచ్చిన మాట కూడా వాస్తవం. అయితే నిపుణుల కమిటీ రెండు రాష్ట్రాలలో కూడా ఈ పాలను వాడుకునే విధంగా ఆ కమిటీ సూచించడం జరిగింది. అలాగే, మనం విజయ తెలంగాణ అని ఇప్పటికే ప్రారంభించాము. అయితే, నాలుగు రూపాయల ఇన్సెంటివ్ విషయంలో కూడా గౌరవ సభ్యులు విషయాలు తెలియజేశారు. ఇది గతంలో మనందరికీ తెలుసు. మన భారతదేశంలో డెయిరీ మీద ఎక్కడా నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు. మన ముఖ్యమంత్రిగారిని ఈ పాల డెయిరీకి సంబంధించి చాలా మంది అంటే ఫెడరేషన్ల వాళ్ళు, సొసైటీల వాళ్ళు వచ్చి కలిసి రెండు రూపాయల ఇన్సెంటివ్ అడిగితే, మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావు గారు విశాల హృదయంతో నాలుగు రూపాయలు ఇస్తే ఇంకా బెటర్‌గా ఉంటుందనే ఉద్దేశంతో, పాల వ్యాపారం చేసే వారికి మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో వారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే, మనకు ఇప్పటివరకు దగ్గర దగ్గర డెయిరీలో పాలు పోసే వ్యక్తుల సంఖ్య 32,000 మంది ఉంటే, మనకు ఈ నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చిన తరువాత, రమారమి ఐదు లక్షల రూపాయల వరకు ఆదాయం వచ్చింది. అయితే, ఈ విజయ డెయిరీకి సంబంధించి ఇంకా ప్రమోట్ చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఔట్‌లెట్స్ పెట్టాలని కూడా డిజైన్ చేయడం జరిగింది. వీలైనంత త్వరలో మనం ఆ కార్యక్రమాన్ని కూడా తీసుకోవడం జరుగుతుంది. ప్రజలలో విజయ డెయిరీ మీద ఉన్న నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని, తప్పకుండా ఈ అంశాన్ని ప్రమోట్ చేయాలనే ఆలోచన ఉంది.

అధ్యక్షా, అదేవిధంగా పాల ధరలు మరియు ఇన్సెంటివ్ విషయంలో దశల వారీగా కార్యక్రమాలను తీసుకుంటున్నాము. తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని వీలైనంత త్వరగా ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నం చేస్తాము. ఎందుకంటే, ఈ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉన్నటువంటి విషయం మనందరికీ తెలిసిందే. మరి ఈ వ్యవసాయానికి అనుసంధానంగా ఉన్నటువంటిది ఈ పాడిపరిశ్రమ కాబట్టి, తప్పకుండా రాబోవు కాలంలో దీనిని పెద్దఎత్తున ముందుకు తీసుకువెళ్ళడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించిన డిమాండ్ కూడా పెద్దఎత్తున ఉంది. కాబట్టి ఈ విజయ డెయిరీని పెద్దఎత్తున ప్రమోట్ చేయడానికి, పెద్దఎత్తున రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే మనం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతోంది.

రాబోవు కాలంలో దీనిని పెద్దఎత్తున చేయాలనే ఆలోచన కూడా మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావుగారికి ఉంది. నిన్న కూడా ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు అందరినీ పిలిచి మాట్లాడడం కూడా జరిగింది. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, వాళ్ళను పునరుత్తేజితం చేయడానికి, పెద్దఎత్తున వారిని ప్రమోట్ చేయడానికి, వారు సామాజికంగా, ఆర్థికంగా ముందుకు రావడానికి మరింత ఆస్కారం ఉంటుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఇప్పటికే చాలా కమ్యూనిటీలకు సంబంధించిన కార్యక్రమాలను చేపడుతున్న విషయం ఇక్కడున్న గౌరవ సభ్యులందరికీ తెలిసిందే. కాబట్టి, మనం తప్పకుండా మరిన్ని కార్యక్రమాలను తీసుకునేటప్పుడు గౌరవ సభ్యులందరూ ప్రపోజల్స్ కానీ, వారి సూచనలు, సలహాలు ఇస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం వాటన్నింటిని తీసుకుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కృష్ణా మరియు గోదావరి నదులపై నీటిపారుదల ప్రాజెక్టులు

ప్రశ్న నెం. 1422 (75)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కోమటి రెడ్డి రాజగోపాల రెడ్డి, ఎం. రంగారెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కృష్ణ, గోదావరి నదులపై అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించాలని ఉద్దేశించడమయిందా?

(ఆ) ప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టులన్నింటి కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికలు (డిపిఆర్‌లు), వ్యయ ప్రయోజన విశ్లేషణ (సిబిఏ)ను పూర్తి చేయడమయిందా?

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

(ఈ) సాగునీటి ప్రాజెక్టులన్నింటి ప్రస్తుత స్థితి ఏమిటి?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) సవివరమైన ప్రాజెక్టు ప్రతిపాదనలు / నివేదికల ఆధారంగా ప్రభుత్వం, ఎప్పటికప్పుడు కొనసాగుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం పరిపాక ఆమోదాలను ఇచ్చింది.

(ఇ & ఈ) పరిపాలక ఆమోదాలు, సవరించిన అంచనా వ్యయం, వివిధ ప్రాజెక్టుల స్థితి వివరాలను పట్టికలో పొందుపరిచి, సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమిటంటే, ఇప్పుడు మన తెలంగాణ కొత్త రాష్ట్రం అయిపోయింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా దాదాపు లక్ష ఎకరాలకు నీరు అందిస్తామనే పెద్ద కార్యక్రమం ఉంది. దానిని మేము కాదనేది లేదు. దానిని 36 ప్రాజెక్టులకు గతంలో రూ.1,75,833 కోట్ల బడ్జెట్ అంచనా వ్యయంగా ఉండేది. దానిని ఇప్పుడు రూ.2,744,670 కోట్ల అంచనా వ్యయం అంటే, రూ.57,000 కోట్లు అంటే కేవలం ప్రాణహిత-చేవెళ్ళ మీద మరియు రూ.10,000 కోట్లు ఇతర ప్రాజెక్టుల మీద ఖర్చు అవుతోంది. అంటే, రూ.67,677 కోట్లు మనకు అదనపు ఖర్చు అవుతోంది. ఇందులో ప్రాజెక్టులు కట్టడంలో బాగా ఆలస్యం అయినకొద్దీ ఖర్చులు ఎక్కువ అవుతాయి. దానికి నేను ఏమీ అనడం లేదు. ఈ ప్రభుత్వం దాదాపు రూ.67,000కోట్లు పెంచేసిన తరువాత, ఈ రెండు లక్షల అప్పులను మనం తీసుకు వచ్చిన తరువాత, అంటే, రూ.2,44,000కోట్లను తిరిగి ఏ విధంగా చెల్లిస్తారు? ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి అయిన తరువాత, ప్రతి ఎకరం మీద, ఆదాయం ఎంత వస్తుంది? దానిమీద రికరింగ్ ఛార్జెస్ ఎంత వస్తున్నాయి? మాకున్న సమాచారం ప్రకారంగా మరియు సెంట్రల్ వాటర్ కమీషన్‌నార్మ్స్ ప్రకారంగా మనం ఇచ్చిన ఎక్స్‌పెండిచర్ ప్రకారం ప్రస్తుతానికి దాదాపు రూ.73,000లు ఒక ఎకరాకు వస్తుంది. ఒక పంటకు సంబంధించిన ఆదాయాన్ని చూస్తే మ్యాగ్జిమమ్‌గా రూ.25,000 నుంచి రూ.35,000 వరకు వస్తుంది. అటువంటి సమయంలో కేంద్రప్రభుత్వ గ్రాంట్లు మనకు రావు.

వాటికి సంబంధించి తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే, కేంద్రంనుంచి మనకు గ్రాంటు ఎప్పటివరకు మనకు రాదో, వాటికి సంబంధించి మన రాష్ట్రం అప్పుల మీద అప్పులు చేసుకుంటూ ఉంటే, తిరిగి ఆ అప్పులను తీర్చేది ఎలా? మన రాష్ట్రంలో ఆదాయమేమో తక్కువగా ఉన్నది. ఈ రెండు లక్షల కోట్ల రూపాయల అప్పులను ఏ విధంగా తీరుస్తారు? దానిని రీ-పేమెంట్ ఎలా చేస్తారు? కాబట్టి, వాటికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్షన్ ప్రకారం నడిచినట్లయితే, ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు వస్తున్నాయో, అలాగే రాష్ట్ర విభజన సమయంలో ఏ విధంగా డబ్బులు వస్తున్నాయో ఆ విధంగానే చేయాలి. అలాగే, ఈ ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేస్తే, కేంద్రం నుంచి 90 శాతం డబ్బులు మనకు ఫ్రీగా వస్తాయి. అలాగే మన రాష్ట్ర వాటా కేవలం 10 శాతంగా ఉంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మల్లన్నసాగర్ ల్యాండ్ అక్విజేషన్ అనేది చాలా ముఖ్యమైనది. నిన్న కూడా నేను ఈ విషయాన్ని పత్రికలలో చూశాను. అధికారులతో ఒకరెవ్యూ పెట్టి ఆ భూసేకరణ కూడా చేయాలి. అసలు ఈ రాష్ట్రంలో ల్యాండ్ అక్విజేషన్‌కు సంబంధించిన పాలసీలు ఏమిటి? సరే అధ్యక్షా, ల్యాండ్ అక్విజేషన్‌కు సంబంధించి మీరు వద్దంటున్నారు, నాకు అభ్యంతరం లేదు.

ٹھیک ہے، مرضی آپ کی۔ آپ اس کو discussion میں لے لئے تو بہت اچھا ہے۔ ہمیں کوئی اعتراض نہیں ہے۔ میں land acquisiton کا وہ subject بازو میں رکھ دیتا ہوں۔ نیا ایکٹ آنے والا ہے۔

అధ్యక్షా, నేను అనేది ఏమిటంటే, ఈ మల్లన్న సాగర్ మీరు కడతానన్నారు, కట్టండి. కానీ, మా కామారెడ్డి విషయానికి వచ్చేసరికి ప్యాకేజి 22 అన్నారు. ప్రాణహిత-చేవెళ్ళ కాళేశ్వరానికి సంబంధించి ఓల్డ్ ప్యాకేజి 22. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఈ ప్యాకేజికి సంబంధించి మీరు గతంలో ఏమన్నారంటే, ఆ రోజున ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుకు సంబంధించి నిజామాబాద్‌లో శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ నుంచి కాదు, మీకు మేము డైరెక్టుగా మల్లన్నసాగర్ నుంచి ఇస్తున్నాము అన్నారు. ఈ మల్లన్న సాగర్ నుంచి నీరు ఇవ్వడానికి సంబంధించిన డిపిఆర్ ఇప్పటికి ఏమైనా తయారయ్యిందా? డిపిఆర్ తయారు కాకముందే మీరు టెండర్లు పిలుస్తున్నారు, ఇది మంచిదా? డిపిఆర్ తయారయిన తరువాత, దానిని కేంద్రానికి పంపితే, ఆ డిపిఆర్ ద్వారానే మనకు కేంద్రం ద్వారా గ్రాంట్ వస్తుంది కాబట్టి, ఈ ప్యాకేజీలో డిపిఆర్ లేకుండా ఇష్టం వచ్చినట్లుగా, టెండర్లు పిలుస్తున్నారు, ఇది మంచిది కాదు. అంతేగాకుండా, ఇది కూడా రాష్ట్రానికి మంచిది కాదు. కాబట్టి, డిపిఆర్ విషయంలో మనకు ఆదాయం ఎంత వస్తుంది, ఖర్చు ఎంత వస్తుందనే వివరాలను తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి: (స్థానిక సంస్థలు - నల్గొండ) (మైకు లేకుండా). .. . అధ్యక్షా, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN:Only single supplementary. ఇప్పటికే ఉ.10.30 అయిపోయింది. After 10.30 AM only single supplementary. What can I do.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (మైకు లేకుండా) భూసేకరణకు సంబంధించిన అంశంలో మమ్మల్ని కూడా మాట్లాడనివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు బిఏసిలో ఒప్పుకుని, కూర్చుని మాట్లాడిన మాటలనే నేను మాట్లాడుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (మైకు లేకుండా) గత రెండు, మూడు రోజులుగా జరిగిన సంభాషణలను గమనిస్తే అందరూ మాట్లాడారు. . . .

మిస్టర్ ఛైర్మన్ : మీరు దేనిని గౌరవిస్తారు? బి.ఏ.సి.నా, రూల్‌బుక్కునా, సభనా దేనిని గౌరవిస్తారు?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (మైకు లేకుండా) సభలో ఉ. 11.00 గం.ల వరకు కూడా సప్లిమెంటరీలో మాట్లాడాము. . . .

మిస్టర్ ఛైర్మన్ : డైరెక్టుగా, సూటిగా ఒక్క ప్రశ్న అడిగేటట్లు ఉంటే నేను అవకాశం ఇస్తాను, లేకపోతే లేదు. మీరు లెక్చర్ ఇవ్వవద్దు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క ప్రశ్న లెక్చర్ ప్రశ్న కాదు, ఇరిగేషన్‌కు సంబంధించి . . .

మిస్టర్ ఛైర్మన్ : నా ఉద్దేశంలో సమయం. ఉ. 10.30 అయిన తరువాత సింగిల్ సప్లిమెంటరీ.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : మీరు అన్న ప్రతి మాట with due respect. అది గౌరవం గానే. మీరు మాకు కొద్దిగా వేరే రకంగా అన్పించినా మా అంతరార్థం మాత్రం ఛైర్ కి ఇచ్చే మాటను మేము గౌరవంగానే స్వీకరిస్తాము.

అధ్యక్షా, కృష్ణా-గోదావరి పరీవాహక ప్రాంతంలో ప్రాజెక్టును తీసుకుంటున్న నేపథ్యంలో ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. తమ ద్వారా గౌరవ మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 70-30 నిష్పత్తిలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి బోర్డుగా మారిన నేపథ్యంలో ప్రజలు ఎదురుచూస్తున్నారు. అసలు ఆ ప్రాజెక్టులకు నీళ్ళు ఎక్కడ నుంచి వస్తాయి? ఒక వైపున ఎన్‌జిటి ఆర్డర్ ప్రకారం పాలమూరు-డిండి ఆపిన మాట వాస్తవమా? రెండవది నీటి విడుదలకు సంబంధించి చాలా ఇబ్బందులున్నాయి. ఏ.పి. - తెలంగాణ రాష్ట్రాల మధ్య 70-30 రేషియో ఏమిటి? పరీవాహక ప్రాంతం, ఆయకట్టు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. వాటికి సంబంధించి మీరు తీసుకున్న మెజర్స్ ఏమిటి? అపెక్స్ కమిటీ ఆర్గ్యుమెంట్స్ ఏమిటి? 90 రోజుల లోపల వాటికి సంబంధించిన నివేదికలు రావాలి. ఇప్పటికే అనేక రకాలుగా అన్యాయం అయింది. నిధులు, నీళ్ళు, నియామకాల మీద వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంలో, శ్రీమతి సోనియాగాంధీ గారు ఇచ్చిన ఈ తెలంగాణలో ప్రజలకు న్యాయం జరగాలని కోరుతున్నాము. వీటికి సంబందించి గౌరవ మంత్రిగారు ఏ విధమైన సమాధానాలు ఇస్తారో తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను. తెలంగాణాకు న్యాయం జరగాలని, ప్రక్క రాష్ట్ర దోపిడీని అరికట్టాలని, పరీవాహక ప్రాంతాలను కాపాడాలని, తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. కనీసం 10-15 నిముషాల సమయాన్ని పొడిగిస్తే సరిపోయేది. ఇరిగేషన్ సబ్జెక్టు లక్షల, కోట్ల రూపాయలతో కూడుకొని ఉన్నది. ఇది హయ్యస్ట్ బడ్జెట్.

మిస్టర్ ఛైర్మన్ : అలా మనకు మనం పొడిగించుకునేది కాదు.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి మా పేరు ఉన్నది.

మిస్టర్ ఛైర్మన్ : ఆ మాటను ఎల్.ఓ.పి. గారు చెప్పాలి. బి.ఏ.సి.లో ఒప్పుకున్నాం, ఉ. 10.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అని.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి: కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు వచ్చినప్పుడు కొంత సమయాన్ని పోస్ట్‌పోన్ చేయండి. ఇటువంటి సబ్జెక్టు వచ్చినప్పుడు మాత్రం సభ్యులకు అవకాశం ఇవ్వాలి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : అలా ఎవరికి వారు సభను నియంత్రించ లేరు. అందరూ సమానమే.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే మా ఎల్.ఓ.పి. గారు చాలా వివరంగా మాట్లాడారు. ఆయన ఇన్ని లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ఈ ప్రాజెక్టులను టేకప్ చేస్తున్నారు, ఈ తెలంగాణ రాష్ట్రం అప్పుల భారంతో ఊబిలోకి పోయే పరిస్థితులున్నాయని మా ఎల్.ఓ.పి.గారు చెప్పారు. అందులో భాగంగానే తమ ద్వారా ఒక ప్రశ్న గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఇన్ని టెండర్లు పిలిచి, డబ్బులు లేకుండా ప్రాజెక్టులను ఓపెన్ చేసి, ల్యాండ్ అక్విజేషన్ లేకుండా ఈ తెలంగాణ రాష్ట్రంలో గందరగోళం ఏమిటి అధ్యక్షా? క్రొత్త రాష్ట్రం వచ్చిన తరువాత అయినా ప్రజలకు ఏ రకమైన న్యాయం చేయగలుగుతామో, అదే చెప్పాలి. అవే టెండర్లు పిలవాలి.

10.40 ఉ. అప్పుల భారంతో ఈ తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని మా ఎల్‌ఓపిగారు చెప్పారు. డబ్బులు లేకుండా, టెండర్లు పిలుస్తున్నారు. భూ సేకరణ జరగకుండానే ప్రాజెక్టులను మొదలుపెడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ గందరగోళం ఏమిటి? మనం ఏదైతే చేయగలుగుతామో అదే ప్రజలకు చెప్పాలి. టెండర్లు కూడా బడ్జెట్ కేటాయింపులు ఉన్న వాటికి మాత్రమే పిలవాలి. లక్షల కోట్ల రూపాయల టెండర్లు పిలిచి....

(అంతరాయం)

తెలంగాణ రాష్ట్రం మీ చేతిలో పెడితే, మీరు అప్పులపాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?

(అంతరాయం)

ప్రభుత్వానికి, మంత్రిగారికి పూర్తి అవగాహన ఉంది. చిన్నచిన్న ప్రాజెక్టులను, nearing completion అంటే 90 శాతం పూర్తయిపోయిన వాటిలో మా ఉదయసముద్రం ప్రాజెక్టు ఒకటి. శ్రీ హరీష్‌రావు గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల, అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయి. లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుంది. ఎప్పుడో పూర్తి కావలసిన ప్రాజెక్టు. నకిరేకల్, మునుగోడు ప్రాంతం అంతా సస్య శ్యామలం అవుతుంది.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇందాక మాట్లాడింది చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, తమరు నాకు సమయం ఈ సెషన్‌లో ఇస్తారా, లేక బడ్జెట్‌లో సెషన్‌లో కేటాయిస్తారా చెప్పండి. ప్రాజెక్టుల గురించి పూర్తి స్థాయిలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్: మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. దయచేసి కోఆపరేట్ చెయ్యండి. వారి సమాధానం పూర్తయిన తరువాత మీకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, శాసన సభ వ్యవహారాల మంత్రిగారు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అనడం కరెక్టు కాదు.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, వారు అబద్ధాలను, అవాస్తవాలను, తప్పుడు సమాచారాన్ని, just sweeping remarks చేసినారు. వారు మాట్లాడేటప్పుడు నేను సైలెంటుగా కూర్చున్నాను. విన్నా. రాసుకున్నా. ఇప్పుడు దానికి నేను సమాధానం చెప్పాలి కదా? వారు తొందరపడితే ఎలా? నేను ఇంకేదన్నా అంటే వారు బాధపడతారు. ఎన్ని పదాలు చెప్పినా తక్కువే కాని, I do not want to divert. చైర్మన్ గారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే ఒక రోజు full discussion పెడితే రాష్ట్ర ప్రజలకు, తెలంగాణ ప్రజలకు వివరాలు తెలియవలసిన అవసరం ఉంది. అప్పుడు వారికి సమాధానం చెబుతాను.

గౌరవ సభ్యులు శ్రీ షబ్బీర్ అలీగారు మొత్తం అప్పులు చేస్తున్నారు, రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారు అంటూ మాట్లాడారు. వారు ఏం మాట్లాడుతున్నారు అధ్యక్షా? ఇప్పటివరకు ఇరిగేషన్ డిపార్టుమెంటుకి మేము ఎక్కడా కూడా అప్పులు తీసుకోలేదు. ఈ మధ్యకాలంలోనే ఒకటే ఒకటి, డీమానిటైజేషన్ వచ్చిన తరువాత తాత్కాలికంగా, రెండు,మూడు మాసాల కొరకు లోన్ కోసం వెళ్లడం జరిగింది. అసలు తెలంగాణ ఉద్యమం దేని కోసం జరిగింది? నీళ్లు, నిధులు, నియామకాలు. మనకు ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు రాలేదు కనుక, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కోటి ఎకరాల మాగాణిగా ఈ తెలంగాణ మారుతుందని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారు మంచి సంకల్పంతో, ఆ దిశగా ఈ రోజు ప్రాజెక్టులు పూర్తిచేసి, పెండింగ్ ప్రాజెక్టులను క్లియర్ చేసుకుంటూ, కృష్ణా–గోదావరి నీటిలో తెలంగాణ వాటాను సాధించి, అనుకున్న విధంగా ప్రాజెక్టులను పూర్తిచేయాలని ప్రయత్నిస్తుంటే, భూ సేకరణకు అడ్డం తగిలేది ఎవరు అధ్యక్షా? కోర్టులో కేసులు వేసింది, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లింది ఎవరు అధ్యక్షా? పూర్తి స్థాయిలో చర్చ పెడితే, అన్ని వివరాలు చెబుతాను. ఏ పార్టీ కోర్టుకి వెళ్లింది, ఏ నాయకుడు ట్రిబ్యునల్‌కి వెళ్లాడు అనేటటువంటి అన్ని వాస్తవాలు బయటపెడతాను. వీళ్లకేమిటంటే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది, ముఖ్యమంత్రిగారికి మిషన్ కాకతీయతో ఇప్పటికే పేరొచ్చింది, అన్ని ప్రాజెక్టులు పూర్తయిపోతే ఈ ప్రభుత్వానికి మంచి పేరొస్తుందని, ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలుసు. అయితే ఈ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎంత ప్రాధాన్యమిస్తుందో చెప్పడానికి 2004 నుండి 2014 వరకు ఇరిగేషన్ ప్రాజెక్టులకు మొత్తం ఖర్చుపెట్టింది రూ.39,000 కోట్ల రూపాయలు. ఇవ్వాళ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఇప్పటికే రూ.22,000 కోట్లను ఇరిగేషన్ రంగం మీద ఖర్చుపెట్టడం జరిగింది. ఇందులో ఒక్క రూపాయి కూడా అప్పు లేదు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల నుండే ఖర్చు పెట్టాము.

ఈ రోజు ఒక్క మహబూబ్ నగర్ జిల్లాలోనే ఈ సంవత్సరం నాలుగు లక్షల ఎకరాల పెండింగ్ ప్రాజెక్టుల క్రింద కొత్త ఆయకట్టును తీసుకువచ్చిన ప్రభుత్వం ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. కరువు వచ్చినా, వర్షాలు పడకపోయినా ఈ సంవత్సరం

ఏడు నియోజకవర్గాలలో మహబూబ్‌నగర్ జిల్లా పచ్చగా, పంటలతో కళకళలాడుతున్న పరిస్థితి అక్కడ మీరు చూడవచ్చు. వలసలు పోయినవాళ్లు ఈ రోజు వాపసు వస్తున్నారు. పొలాలకు నీళ్లు అందుతున్నాయా, లేదా మా దామోదర్ రెడ్డిగారిని అడగండి. చెబుతారు. షబ్బీర్ అలీగారు కామారెడ్డి, ఎల్లారెడ్డి గురించి స్పెసిఫిక్‌గా అడిగారు. వారు ఏమంటున్నారంటే మాకు ఎస్ఆర్ఎస్‌పి నుండి నీళ్లు వచ్చేవి, మరి మీరు రీఇంజనీరింగ్ చేసి, మల్లన్నసాగర్ నుంచో, ఇంకెక్కడి నుంచో ఇస్తామంటున్నారు. డిపిఆర్ లేదు. దాని విషయమేమిటి అని అడుగుతున్నారు. డిపిఆర్ లేకపోవడం లేదు. వందశాతం ఉంది. మీ పెద్దలు జానారెడ్డిగారింటికి మా చీఫ్ ఇంజనీర్లు స్వయంగా వెళ్లి, చూపించి, వివరించి వచ్చారు. ఇటువంటి స్వీపింగ్ రిమార్క్స్ చేయడం వారికి తగదు. పక్క రాష్ట్రాలు కోర్టులకి వెళ్లి, అడ్డం పడుతున్నారు. ఎవరో బయట రోడ్డు మీద వాళ్లు డిపిఆర్‌లు లేవంటే ఒప్పుకోవచ్చు. ఒక సీనియర్ మంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్. పుస్తకాలు కూడా రాస్తున్నారు. అటువంటి వాళ్లు కూడా ఈ రకంగా మాట్లాడ్డం వారి గౌరవానికి తగదు.

ఈ రోజు కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంతాలకు ఎస్ఆర్ఎస్‌పి నుండి నీళ్లు ఇద్దామంటే, నీళ్లు రావు. ఎందుకంటే అది టెయిల్ ఎండ్ ప్రాంతంలో ఉంది. అక్కడ మూడేళ్లకు ఒకసారి మాత్రమే నీళ్లు వస్తాయి. 2013లో నీళ్లు వస్తే, మళ్లీ 2016లో వచ్చాయి. ఈ మధ్యకాలంలో చుక్క నీళ్లు కూడా లేవు. దాని డిపెండబిలిటీ 75 శాతం నుండి 65 శాతానికి తగ్గిపోయింది. కాని ఈ రోజు మనం మేడిగడ్డ నుంచి, గోదావరి నుండి నీళ్లు తెచ్చుకుంటే డిపెండబిలిటీ 100 శాతం ఉంటుంది. గోదావరిలో నీళ్లు ఎప్పుడూ ఉంటాయి. ఈ సంవత్సరం చూస్తే దాదాపు 2,800 టిఎంసిల నీళ్లు సముద్రంలో కలిసిపోయాయి. ప్రతి సంవత్సరం ఇదే విధంగా మేడిగడ్డ ద్వారా సముద్రంలో కలిసిపోతుంటాయి. కాబట్టి అక్కడ నుంచి నీళ్లు తెచ్చుకుంటే కనుక వందశాతం డిపెండబిలిటీతో మనకు నీళ్లు రావడానికి అవకాశం ఉంది. మేము రెండు అవకాశాలను పరిశీలిస్తున్నాము. ఒకటి మల్లన్నసాగర్, కూడలివాగు, అప్పర్ మానేర్, ఇసాయిపేట, సదాశివనగర్, మాచారెడ్డి మండలంలో ఒక నాలుగు టిఎంసిల రిజర్వాయర్‌ను నిర్మించుకుంటే నీళ్లు ఎక్కువ వస్తాయి. రెండవ ఆప్షన్ ఏమిటంటే మిడ్‌మానేరు, ఇసాయిపేట నుండి తెచ్చుకునే అవకాశం ఉంది. రెండిటిని మేము బాగా పరిశీలిస్తున్నాము. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలు రెండూ కలిపితే 1,40,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చేది ఉంటే, ఇప్పుడు 2,00,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా ఆయకట్టు పెరుగుతుంది, వాటర్ డిపెండబిలిటీ పెరిగి, ప్రతి సంవత్సరం కూడా నీటి లభ్యతకు గ్యారంటీ ఉంటుంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి కరువు ప్రాంతాలు. బొంబాయి, దుబాయి వంటి చోట్లకు ప్రజలు వలస పోతున్నారు. ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం కోసం నిజాయితీతో, చిత్తశుద్ధితో తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

మా మిత్రులు శ్రీ సుధాకర్ రెడ్డిగారు బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ వంటి విషయాల గురించి మాట్లాడినారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు ఎవరి హయాంలో అన్యాయం జరిగింది, ఎప్పుడు అన్యాయం జరిగిందో మనకు తెలుసు, బయట ఉన్న ప్రజలకు తెలుసు. జరిగిన అన్యాయాన్ని సవరించడం కోసం తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకి అప్పీలుకి పోయింది. ఎట్టి పరిస్థితుల్లో కూడా దాన్ని వదిలిపెట్టేది లేదు. అపెక్స్ కమిటీలో కూడా పాలమూరు ఎత్తిపోతల, డిండీ ప్రాజెక్టుకాని కట్టి తీరతామని గౌరవ ముఖ్యమంత్రిగారు గట్టిగా, బల్లగుద్ది చెప్పారు. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌గాని, ఇంకెవరుగాని మనకు అన్యాయం చేసినా, ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అన్ని రకాలుగా కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి, తెలంగాణ ప్రయోజనాల్ని, తెలంగాణ హక్కుల్ని కాపాడ్డం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ కె. రాజగోపాల్‌రెడ్డి గారు గందరగోళం ఉంది, డబ్బులు లేవు,ఇంత ఘనం టెండర్లు ఎందుకు పిలిచారు అన్నారు. నేను వారిని ఒక మాట అడగదలచుకున్నాను. కాంగ్రెస్ హయాంలోనే రూ.1,65,000 కోట్ల ప్రాజెక్టులకి టెండర్లు పిలిచారు. వారి పది సంవత్సరాల హయాంలో, 35 ప్రాజెక్టులకి ఆ టెండర్లు పిలవడం జరిగింది. కాని వారు ఖర్చు పెట్టింది మాత్రం కేవలం రూ. 39,000 కోట్లు. అంటే కేవలం 25 నుండి 30 శాతమే. ఈ పది సంవత్సరాల్లో price escalation వల్ల, ప్రాజెక్టు వ్యయం ఎంత పెరిగిందో ప్రజలందరికీ తెలుసు. ప్రాణహిత ప్రాజెక్టుకి ఎన్నికలకు ముందు, 2008లో శంకుస్థాపన చేసి, నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఒకటే ప్రాజెక్టుకి నాలుగు చోట్ల శంకుస్థాపనలు చేశారు. ఆరు సంవత్సరాలు గడిచినా పూర్తి చేయలేదు. చేసింది ఏమిటంటే రూ.2396 కోట్లకి మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకున్నారు. కాని పనులు చేసింది మాత్రం రూ.1,000 కోట్లకే. మేము అడ్డగోలుగా టెండర్లు పిలచామని, కడుపు మండుతుందని వారు చెబుతున్నారు. కాని, ఎవరి కడుపు మండాలి అధ్యక్షా?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గత పది సంవత్సరాల కాలం నుంచి మొత్తం టెండర్ల వ్యవహారాన్ని ఎంక్వైరీ చేయించండి. తప్పు చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టండి. ఇప్పుడు

అధికారంలో వారే ఉన్నారు. ప్రజలకు అన్ని విషయాలు తెలియచెప్పండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాజగోపాల్ రెడ్డిగారు ఉదయసముద్రం గురించి చెప్పారు. 2008లో లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టుని చేపట్టారు. దాని విలువ రూ.699 కోట్లు. వారు అధికారంలో ఉన్న ఆరు సంవత్సరాల్లో చేసిన ఖర్చు మాత్రం రూ.270 కోట్లు. ఆ ఖర్చు కూడా పంపులు, మోటర్లు కొనుక్కొచ్చారు. పంప్ హౌస్ తవ్వలేదు. భూసేకరణ జరపలేదు. కేవలం పంపులు, మోటర్లు తెచ్చి, గడ్డ మీద పెట్టారు. పని జరగకుండా, నిర్లక్ష్యానికి గురైంది ఆ ఆరు సంవత్సరాలలోనే. తప్పకుండా మా ప్రభుత్వం మీద బాధ్యత ఉంది. మేము పూర్తి చేస్తాము. ఇప్పటికే మేము రూ.70 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. పంప్ హౌస్ పనులు వేగవంతం చేశాము. రిజర్వాయర్ పని 70 శాతం అయిపోయింది. టన్నెల్ పనులు 90 శాతం అయినాయి. పంప్‌హౌస్ పని 30 శాతం అయింది. వచ్చే 8,9 నెలల్లో పంప్‌హౌస్ పనిని పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న పని మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీకి భూసేకరణ పనులు ఉన్నాయి. కాబట్టి ప్రజాప్రతినిధులు దయచేసి సహకరిస్తే, అందరం కలిసి, రాజకీయాలకు అతీతంగా భూసేకరణ పూర్తిచేస్తే, 2017 డిసెంబర్ నాటికి 50,000 ఎకరాలకు నీళ్లందించే అవకాశం ఉంది. కాబట్టి మీరు సహకరించండి. 2018 జూన్ నాటికి వంద శాతం ఉదయసముద్రం ఆయకట్టుకి నీరందిస్తామని మనవి చేస్తున్నాను. ఇందుకు మేము కట్టుబడి ఉన్నాము. కాని దురదృష్టవశాత్తు, భూములు ఇవ్వద్దని ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేస్తూ, మరో పక్క నుంచి ప్రాజెక్టుకు ఎందుకు పూర్తి కావడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇది ఎట్లుందంటే నోటితో మాట్లాడి, నొసటితో వెక్కిరించినట్లుంది. నోటితో నవ్వుతున్నారు. నొసటితో వెక్కిరిస్తున్నారు. కొత్త రాష్ట్రం. కష్టపడి సాధించుకున్నాము. అభివృద్ధి చేసుకోవాలి. ప్రాజెక్టులను పూర్తి చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాజెక్టులకు భూసేకరణకు మీరందరూ సహకరించినట్లయితే మనం ఆకుపచ్చని తెలంగాణ, ప్రజలు కలలు గన్న తెలంగాణ, కోటి ఎకరాల మాగాణిగా ఉండే తెలంగాణను మనం నిర్మాణం చేసుకుందాం. దానికీ మీ అందరి సహకారం ఉండాలని మీ ద్వారా సభ్యులను కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. శ్రీ హరీష్‌రావుగారు ఇరిగేషన్‌తో పాటు, శాసన సభా వ్యవహారాల శాఖను కూడా చూస్తున్నారు. కాబట్టి హౌస్‌ను పీస్‌ఫుల్‌గా నడిపించే బాధ్యత కూడా వారిమీద ఉంది. కేవలం ట్రెజరీ బెంచ్‌లనే కాకుండా, అపోజిషన్‌ను కూడా చూసుకోవలసి ఉంటుంది. సమర్థతగల మంత్రిగారు ఉన్నారని మేము అనుకుంటే, వారేమో స్టార్టింగ్‌లోనే భూతాలు, దయ్యాలు అంటూ మాట్లాడారు.

(అంతరాయం)

కాబట్టి దానిని ఉపసంహరించుకుంటే బాగుంటుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 31 నెలలు అవుతున్నది. ప్రభుత్వం ఏదో కొత్తగా బాధ్యతలు చేపట్టింది అనుకోవడానికి లేదు. భూసేకరణ గురించి ఐదు జీ.ఓలు వారే ఇచ్చినారు. దీని కొరకు 2013 కేంద్ర చట్టం ఉంటే, దాని మీద జీ.ఓ 123 ఈ ప్రభుత్వమే ఇచ్చింది. 214, 190 నెంబర్ జి.ఓ.లు కూడా ఈ ప్రభుత్వమే జారీ చేసింది.

جناب ٹی۔ ہریش راؤ (Janab T.Harish Rao): اس پراجکٹ کے اوپر عمل ہو رہا ہے ہیں ۲۰۰۸ اسمبلی کے اسی سیشن میں
پاس ہو کر کونسل میں آئے گا اس وقت آپ جتنی بھی بات کریں میں جواب دینے کے لئے تیار ہوں اس کے اوپر detailed
discussion بھی ہوگا ہے۔ تلنگانہ کی عوام کو بھی جاننا چاہئے کہ یہ بل کس کے لئے لا رہے ہیں۔ پبلک کے لئے کون چاہ رہے
ہیں پبلک کا کام ہونے کے لئے کون کیا کر رہے ہیں پبلک کو بھی یہ سمجھنا چاہئے اس کے اوپر بھی سیشن میں land acquisiton کا بل
ہم اسی کونسل میں لانے والے ہیں اس کے اوپر آپ جتنی بھی بات کریں میں جواب دینے کیلئے تیار ہوں۔

## రాష్ట్రంలోని ఆసుపత్రి పరికరాల కొనుగోలు

ప్రశ్న నెం. 1485 (76)

డా. ఆర్. భూపతి రెడ్డి., ఎం.ఎల్. సి.:-గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కొత్త పడకలు, ఐవి స్టాండ్‌లను కొనుగోలు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఆ) అయితే, ఇప్పటివరకు కొనుగోలు చేసిన పడకలు, ఐవి స్టాండ్‌ల సంఖ్య, కొనుగోలు చేయాల్సిన వాటి సంఖ్య ఎంత ?

(ఇ) ఎప్పటిలోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను వర్తింపు చేయడమవుతుంది ?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి ):- (ఎ) అవునండి.

(బి) 2015-16, 2016-17 ఆర్థికసంవత్సరాలలో కొనుగోలు చేసి, ఆసుపత్రులకు సరఫరా చేసిన రోగుల పడకలు, మంచాలు, ఐవి స్టాండ్‌ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | అంశం పేరు | లక్ష్యం | కొనుగోలు చేసినవి | కొనుగోలు చేయాల్సినవి |
|---|---|---|---|---|
| 1. | రోగుల మంచాలు, పడకలు | 13804 | 8438 | 5366 |
| 2. | ఐవి స్టాండ్‌లు | 11106 | 3855 | 7251 |

(సి) 2017 మార్చి నాటికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను వర్తింపు చేయడమవుతుంది.

**11.00 ఉ.** డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి: (స్థానిక సంస్థలు – నిజామాబాద్) థ్యాంక్యూ సార్. గత బడ్జెటులో ప్రభుత్వం రూ.6వేల కోట్లను కేటాయించింది. ప్రతి తెలంగాణ బిడ్డకి నాణ్యమైన వైద్యం అందించాలని, ప్రైవేటు హాస్పిటల్స్‌కి సమాంతరంగా ఒక సిస్టం ఏర్పాటు చేసి, ప్రతి రోగి కూడా ప్రైవేటు హాస్పిటల్స్‌కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్లేలా, అన్ని రకాలుగా డెవలప్ చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. కొత్త మంచాలు, బెడ్‌షీట్స్, ఐ.వి.స్టాండ్స్, ట్రాలీస్, డయాగ్నోస్టిక్ ఎక్విప్‌మెంటు, క్యాజువాలిటీ ఎక్విప్‌మెంటు, ఐసియు ఎక్విప్‌మెంటు కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచాలని, శానిటేషన్ పరిస్థితి మెరుగుపరచాలని నిర్ణయించారు. వీటి గురించి వివరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి నిర్ణయం మేరకు రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలను పెంచడానికి అన్ని రకాల చర్యలను ఇప్పటికే చేపట్టడం జరిగింది. మంచాలు, పరుపులు, డయాగ్నోస్టిక్ ఎక్విప్‌మెంటు, సెలైన్ స్టాండ్స్, వార్డుల్లో అవసరమైన ఎక్విప్‌మెంటు గురించి గౌరవ సభ్యులు అడగడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి మంచాలు, బెడ్స్, సెలైన్ స్టాండ్స్, స్ట్రెచర్ ట్రాలీస్, వీల్‌ఛైర్స్ కొనుగోలు చేయడానికి నిర్ణయించడం జరిగింది. మొదటి దశలో వీటి కొనుగోలు కొరకు రూ.21కోట్ల, 18 లక్షల వరకు మంజూరు చేయడం జరిగింది. పేరెన్నికగల సంస్థల నుంచి ఈ ఫర్నీచర్‌ను కొనుగోలు చేయుటకు టెండర్లను కూడా ఆమోదించడం జరిగింది. 2015–16 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులకు దాదాపు రూ.33కోట్ల విలువ గల ఈ పరికరాలను కొనుగోలు చేసి, సప్లయ్ చేయడం కూడా జరిగింది. ఇప్పటికే మన రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు రూ.10కోట్ల, 67 లక్షల విలువైన ఫర్నీచర్ ను రాష్ట్రంలోని ఆసుపత్రులకు సరఫరా చేయడం జరిగింది. మిగతా ఆసుపత్రులకు సంబంధించిన ఫర్నీచర్‌ను 2017వ సంవత్సరం మార్చి లోపు అందచేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అలాగే ఈ మధ్య అన్ని ఆసుపత్రులలోను మరియు టీచింగ్ ఆసుపత్రులకు కూడా బెడ్స్‌ను సప్లయ్ చేయడం జరిగింది. అలాగే అన్ని ఆసుపత్రులలోని బెడ్స్‌కు సంబంధించి రెండు కలర్ బెడ్‌షీట్లను అంటే తెలుపు, పింక్ కలర్స్ గల బెడ్ షీట్లను రోజు విడిచి రోజు తప్పనిసరిగా ఆ బెడ్‌షీట్లను మార్చడానికి వీలుగా వాటిని కూడా ఎంపిక చేయడం జరిగింది. ఒక రోజు తెలుపు, మరొక రోజు పింక్ రంగు బెడ్‌షీట్‌ను వేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగింది. త్వరలోనే అన్ని ఆసుపత్రులలో ఇవన్నీ అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది, త్వరలోనే వాటిని అమలుచేస్తాము. మన రాష్ట్రంలో ఉన్న అన్ని ఆసుపత్రులను త్వరిత గతిన మెరుగుపరచడానికి అంటే మరమ్మత్తులు, ఫర్నీచర్, సివిల్ వర్క్స్ డయాగ్నోసిస్‌కు సంబంధించిన పరికరాలు మొదలైన వాటి పరంగా అన్ని రకాలుగా తగిన వనరులను అందించడానికి కృషి చేస్తున్నాము. మీరు గమనించినట్లయితే గతంలోకి, ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. ఇంకా ఆసుపత్రులను మెరుగైన స్థాయిలో తీర్చి దిద్దడానికి అన్ని రకాల ప్రయత్నాలను ఈ ప్రభుత్వం చేపడుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో నిషేధిత పోలియో టీకా సరఫరా

ప్రశ్న నెం. 1565 (77)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలోని పిహెచ్‌సిలకు ప్రయివేటు ఆసుపత్రులకు కొన్ని మెడికల్ షాప్‌లు నిషేధిత పోలియో వ్యాక్సిన్‌ను సరఫరా చేయడమవుతున్నందున పోలియో కేసులలో పెరుగుదల ఏర్పడిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ప్రమేయం ఉన్నట్టి నేరస్థులపై కేసులు నమోదు చేయడమయిందా?

(ఇ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):– (అ) లేదండీ.

నిషేధిత పోలియో వ్యాక్సిన్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేయడం లేదు.

హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో కొన్ని మెడికల్ షాప్‌లు, ప్రయివేటు నర్సింగ్ హోంలు ట్రైవాలెంట్ పోలియో వ్యాక్సిన్

కలిగివున్నాయి. ట్రైవాలెంట్ పోలియో వ్యాక్సిన్ వినియోగం పోలియో కేసుల సంఖ్యను పెంచదు.

సవివరమైన సమాచారం 1వ అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఆ) అతిక్రమణదారులపై అంటే మెడికల్ షాపులు, ప్రయివేటు నర్సింగ్ హోం లపై డిఎంహెచ్ఓ, హైదరాబాదు, డిఎంహెచ్ఓ రంగారెడ్డి వారలు కేసులను నమోదు చేసారు. వివరాలను IIవ అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఇ) సంబంధిత అతిక్రమణదారులకు ఛార్జ్ మెమోను జారీ చేయడమయింది. తెలంగాణ ఔషధ నియంత్రణ అథారిటీకి సమాచారాన్ని తెలియజేస్తూ ప్రయివేటు నర్సింగ్ హోంలను సీల్ చేయడమయింది.

అతిక్రమణ దారులకు వారి సంజాయిషీని కూడా సమర్పించారు. ఈ విషయంలో సముచిత చర్యను తీసుకోవడానికి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్, ప్రయివేటు ప్రాక్టీషనర్ల అసోసియేషన్‌కు కూడా సమాచారం ఇవ్వడం జరిగింది.

రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులు, ఐఏపి, ప్రయివేట్ ప్రాక్టీషనర్ల ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో 100 శాతం ఆరోగ్య సౌకర్యాల పునః చెల్లుబాటును రాష్ట్రం నిర్వహించింది. ఈ చెల్లుబాటు ప్రక్రియలో కనుగొన్న ట్రైవాలెంట్ వ్యాక్సిన్ వైల్స్‌ను కమిటీ సమక్షంలో ధ్వంసం చేసి, పునః చెల్లుబాటు కేంద్ర ప్రభుత్వానికి ధృవపత్రాన్ని సమర్పించడమయింది. వివరాలు 3వ అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమయింది.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం. 1565 (అ) ఖండానికి సంబంధించిన సమాధానపు 1వ అనుబంధం.**

పోలియో నిర్మూలన వ్యూహంలో భాగంగా ట్రైవాలెంట్ వ్యాక్సిన్‌ను ఉపసంహరించి, రాష్ట్రంలో ట్రైవాలెంట్ పోలియో వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో అన్ని ట్రైవాలెంట్ వ్యాక్సిన్‌లను 2 దశలలో ధ్వంసం చేయడం జరిగింది. 25-4-2016 తేదీన రాష్ట్రం ట్రైవాలెంట్ పోలియో వ్యాక్సిన్ నుండి బైవాలెంట్ పోలియో వ్యాక్సిన్‌కు మారింది. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో కేవలం కొన్ని మెడికల్ షాపులు, ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లు ట్రైవాలెంట్-పోలియో వ్యాక్సిన్‌ను కలిగివున్నాయి.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం. 1565 (ఆ) ఖండానికి సంబంధించిన సమాధానపు 2వ అనుబంధం.**

**హైదరాబాదు జిల్లాలోని అతిక్రమణదారుల జాబితా**

1. పుష్ప మెటర్నిటీ & నర్సింగ్ హోమ్
2. డా॥ సీతారామ్ పోద్దార్ క్లీనిక్
3. ఖాద హాస్పిటల్
4. ఖాదిజ మెటర్నిటీ హోమ్
5. డా॥ ఎం. రాఘవాచారి పిల్లల క్లీనిక్
6. లూసిడ్ డయాగ్నస్టిక్ సొల్యూషన్ ప్రయివేటు లిమిటెడ్
7. శ్రీ కీర్తన క్లినిక్

**రంగారెడ్డి జిల్లాలోని అతిక్రమణదారుల జాబితా**

8. రాఘవ పాలీ క్లీనిక్, బాలాపూర్
9. శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, ఉప్పల్.

అతిక్రమణ దారులందరు ప్రయివేటు రంగం వారు మాత్రమే.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం.1565 (ఇ) ఖండానికి సంబంధించిన సమాధానపు 3వ అనుబంధం.**

పునః చెల్లుబడి ధృవపత్రాలు, జిల్లాలకు జారీ చేసిన ఆదేశాలను జతచేయడమయింది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు :(స్థానిక సంస్థలు, హైదరాబాద్) అధ్యక్షా, అభం, శుభం తెలియని అమాయకులు చిన్నపిల్లలు, అప్పుడే పుట్టిన పిల్లలకు వ్యాక్సిన్స్ వేస్తూ ఉంటారు. ట్రైవాలెంట్ వ్యాక్సిన్‌ను దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా దానిని పూర్తిగా బ్యాన్ చేయడం జరిగింది. ఎందుకంటే దానివల్ల ఎంతో దుష్ప్రభావాలున్నాయని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. ఆ వ్యాక్సిన్ బ్యాన్ అయినప్పటికీ మన హైదరాబాదులోని కొన్ని ప్రాంతాలలోని ఆసుపత్రులలో ఈ వ్యాక్సిన్ దొరకడం జరిగింది. అది కూడా Environmental surveillance team వాళ్ళు అక్కడ నాలాలను చూస్తూ ఉంటే, అప్పుడు అక్కడ ఈ వ్యాక్సిన్ వారికి కనిపించింది. ఇక్కడ ఈ వ్యాక్సిన్‌ను ఇంకా వాడుతున్నారని చెప్పి అప్పుడే మన ప్రభుత్వానికి కూడా తెలిసింది. అధ్యక్షా, ఈ వ్యాక్సిన్ వల్ల ఎన్నో విపరీతమైన పరిణామాలు జరుగుతున్నాయి. ఇది బ్యాన్ అయినప్పటికీ గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తున్నప్పటికీ పిహెచ్‌సిలలో ఇటువంటివి లేవు కానీ, ప్రయివేటు నర్సింగ్ హోంలలో, ప్రైవేటు ఆసుపత్రులలో వినియోగిస్తున్నారని మంత్రిగారు చెపుతున్నారు.

అధ్యక్షా, అసలు మన డ్రగ్ కంట్రోలింగ్ వ్యవస్థ ఎక్కడికి పోయింది? బ్యాన్ చేసిన వ్యాక్సిన్లను ప్రైవేట్ ఆసుపత్రులు కానీ, నర్సింగ్ హోంలు కానీ, మెడికల్ షాపులలో గానీ ఏ విధంగా వాళ్ళు

అమ్ముతున్నారు? అసలు వాళ్ళ దగ్గర ఏ విధంగా స్టాక్ ఉంది? దీనివల్ల మనకు ఏం తెలుస్తోందంటే, మన డ్రగ్ కంట్రోల్ వ్యవస్థ ఎంతో యాక్టివ్‌గా ఉండాల్సింది పోయి, యాక్టివ్‌గా లేకుండా కనిపిస్తోంది. అంతేగాకుండా, ఇందులో ఏమన్నారంటే, బ్యాన్ చేశారు, వాస్తవమే కానీ use of trivalent vaccine does not increase number of polio cases. When it is totally banned, what is the necessity of writing this? There itself contradiction in your statement. At one hand you said it is totally banned. On the other hand, you are replying that use of trivalent vaccine does not increase number of polio cases. So what does it mean? What action you have taken? ఇందులో మీరు ఏం చెప్పారు – ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్‌కి పంపించాము, ప్రైవేట్ ప్రాక్టీస్ అసోసియేషన్‌కి పంపించామని అన్నారు. అసలు వాళ్ళకి పంపించడం ఏమిటి? మన ప్రభుత్వం ఉంది, దానికి సంబంధించి ఏం చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. What action has been taken by the Government? Why do you want to refer this case to the Association of Paediatricians? Why do you want to refer this case to private practice associations? మన దగ్గర యంత్రాంగం ఉన్నా, మనకు ఒక వ్యవస్థ ఉన్నా కూడా ఇటువంటి ఆసుపత్రులకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? గౌరవ మంత్రిగారు చెప్పిన ఈ ప్రైవేటు ఆసుపత్రులకు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? వారికి నోటీసులు ఇస్తే, జవాబులు ఇచ్చారని అన్నారు. మీరు ఆ జవాబులకు సంతృప్తి చెందారా లేక వారిపైన ఏమైనా క్రిమినల్ యాక్షన్ తీసుకుంటారా మొదలైన వాటికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, మనకు గతంలోనే హెచ్ఎంఐడిసి నుంచి మన ప్రభుత్వం ఆసుపత్రులకు సంబంధించిన మౌలిక సదుపాయాల విషయంలో చాలా డబ్బులను ఖర్చు పెడుతున్నారు. చాలా సంతోషం. ఈ ఐ.వి. స్టాండ్స్ కొంటున్నారని అన్నారు. చాలా సంతోషం. ఈ ఐ.వి. ఫ్లూయిడ్స్‌లో వచ్చిన ఫంగస్ వల్ల ఈ మధ్యన సరోజినీ దేవి కంటి ఆసుపత్రులలోని పేషెంట్లకు కళ్ళు పోయినాయి. ఈ మధ్యనే గాంధీ ఆసుపత్రిలో ఒక సంఘటన జరిగింది. అసలు ఈ ఐ.వి. ఫ్లూయిడ్స్ ఎక్కడ నుంచి కొంటున్నారు. ఆ కొనే కంపెనీ స్టాండర్డ్ కంపెనీనేనా? లేదా కమీషన్ల కోసమో లేక మరేరకంగానో స్టాండర్డ్ కంపెనీల నుంచి కాకుండా వేరే వాటి ద్వారా ఈ ఐ.వి. ఫ్లూయిడ్లను కొనుగోలు చేయడం వల్ల వాటిల్లో ఫంగస్ వస్తోంది. వీటివల్ల అమాయకులైన పేషెంట్లపైన అధిక ప్రభావం పడుతోంది. ఇటువంటి వాటిపై గౌరవ మంత్రిగారు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, ఈ పోలియో వ్యాక్సిన్‌కు సంబంధించి ఇప్పటికే తగిన చర్యలు చేపట్టడం జరిగిందని ఇప్పటికే సమాధానంలో చెప్పాను. సంబంధిత డిఎం అండ్ హెచ్‌వోస్, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల వారు ఇప్పటికే అటువంటి ఆసుపత్రులపైన తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పటికే ఆ ఆసుపత్రులపైన కేసులు నమోదు చేయడం జరిగింది.

అలాగే బ్యాన్ చేసిన వ్యాక్సిన్‌లు అని అన్నారు. అది కాదు అధ్యక్షా, ఈ ట్రైవాలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ అనేది విత్‌డ్రా అయింది. ప్రొహిబిషన్‌కు సంబంధించి మీరు అర్థం చేసుకోండి. ఈ ట్రైవాలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ అనేదానిని బై వాలెంట్‌గా తీసుకురావడం జరిగింది. అంటే ఈ వ్యాక్సిన్ అవసరం లేదని. ట్రైవాలెంట్ అంటే అందులో మూడు రకాల మెడిసిన్స్ ఉంటాయి. ప్రస్తుతం ఆ మెడిసిన్ అవసరం లేదని, దానిని బై వాలెంట్‌గా మార్చడం జరిగింది. అందువలన దీనితో ఎటువంటి ప్రమాదం కూడా లేదు. ఈ ట్రైవాలెంట్ పోలియో వ్యాక్సిన్‌ను విత్‌డ్రా చేయడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వాటిని పూర్తిగా తీసివేయడం జరిగింది. ప్రయివేటు ఆసుపత్రులలో కూడా రాండంగా చెక్‌చేసి 15 శాతం మేర ఎక్కడెక్కడ అయితే ఈ వ్యాక్సిన్లు ఉపయోగిస్తున్నారో వాటిని తొలగించడం జరిగింది. ఎక్కడైనా ఎవరైనా తెలిసో, తెలియకో పొరపాటున పెట్టుకున్నా కూడా వారి మీద తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఒకవేళ పొరపాటున ఏ ఆసుపత్రివారు అయినా ఆ వ్యాక్సిన్‌ను వాడితే దానివల్ల నష్టం లేదు. దానివల్ల పిల్లలకు పోలియో రాదు, ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. మన దేశంలో ఈ పోలియో వ్యాధిని పూర్తిగా అంతం చేయడానికి 2013 వ సంవత్సరం నుంచి 2018వ సంవత్సరం వరకు ఒక ప్రోగ్రాంను ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా నోటి ద్వారా ఇచ్చే ఓరల్ వ్యాక్సిన్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, ఇంజక్షన్ ద్వారా ఇచ్చే పోలియో వ్యాక్సిన్‌కి మారడానికి ప్రపంచ వ్యాప్తంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీంట్లో భాగంగా 25 ఏప్రిల్, 2016 నుంచి దేశవ్యాప్తంగా ట్రైవాలెంట్ నుంచి బైవాలెంట్ కి మారడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా నిలువ

ఉన్న ఈ వ్యాక్సిన్లను గుర్తించి వాటిని నిర్ణీత పద్ధతి ప్రకారం నాశనం చేయడానికి మే 5, 2016 వరకు సమయం ఇవ్వడం జరిగింది. నూటికి నూరు శాతం ప్రభుత్వ ఆసుపత్రులో, 15శాతం ప్రైవేటు ఆసుపత్రుల్లో ట్రైవాలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ లేదని నిర్ధారించడం జరిగింది. దీంట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో బాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పాల్గొనడం జరిగింది. ట్రైవాలెంట్ పోలియో వ్యాక్సిన్ కొర్కై చేసిన వాతావరణ నిఘా ద్వారా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో మురుగునీటిలో వ్యాక్సిన్ ఆధారిత వైరస్ కనపడింది. దీని వల్ల రెండో విడతలో శోధనా కార్యక్రమాలు చేపట్టి మళ్లీ కొన్ని హాస్పిటల్స్‌ని గుర్తించి వాటిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నాం. మురుగునీటిలో కనబడిన వ్యాక్సిన్ ఆధారిత వైరస్ వల్ల పోలియో వచ్చే అవకాశం ఉంది. ట్రైవాలెంట్ ఓరల్‌వ్యాక్సిన్ వాడకం ద్వారా పోలియో వచ్చే అవకాశం ఎంతమాత్రమూ లేదు. కానీ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి దాని వాడకాన్ని పూర్తిగా ఆపేస్తున్నాం. మార్చి, 2014 నాటికి భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తించబడింది. గుర్తించిన సంవత్సరం కంటె ముందు మూడు సంవత్సరాలలో ఎక్కడా కూడా ఒక్క పోలియో కేసు కూడా నిర్ధారణ కానపుడు ఆవిధంగా ప్రకటిస్తారు. 2014, మార్చి నాటికి పూర్తిగా మన భారతదేశంలో పోలియో లేదని డిక్లేర్ చేయడం జరిగింది. జాతీయ వ్యాక్సిన్ కార్యక్రమం అమలులో తెలంగాణ రాష్ట్రం అత్యుత్తమ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం చేత అప్రిషియేషన్ తీసుకోవడం జరిగింది.

గౌరవ సభ్యులు ఐ.వి.ఫ్లూయిడ్స్ గురించి అడిగారు. గాంధీ హాస్పిటల్‌లో ఏదైతే ఒక ఫ్లూయిడ్ ఇష్యూ రావడం జరిగిందో, దాన్ని పూర్తిగా రెప్యూటెడ్ కంపెనీ నుంచే కొనుగోలు చేయడం జరిగింది. టెక్నికల్‌గా అన్ని రకాలుగా ఉన్నత ప్రమాణాలు గల సెలైన్ బాటిల్స్‌నే కొనడం జరుగుతోంది. దాని పరంగా ఏమీ ఇబ్బంది లేదు. ఆ జరిగిన సంఘటన మీద పూర్తి విచారణ జరుగుతోంది. లోపాలకు బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యం.యస్. ప్రభాకర్‌రావు: సార్, ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తోంది, కానీ ఎందుకిలా జరుగుతోంది? సరోజిని నాయుడు కంటి ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై విచారించడానికి ఒక కమిటీని వేశారు, ఆ కమిటీ రిపోర్టు ఏమిటి? డాక్టర్స్ బాధ్యులా, కంపెనీని రెస్పాన్సిబుల్ చేశారా, నర్సులు బాధ్యులా? 12 మందికి చూపు పోయింది. దీని గురించి వివరంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, 12మందికి చూపు పోయిందని చెప్పడం కరెక్టు కాదు, ఎవ్వరికీ చూపు పోలేదు. ఒకరిద్దరికి మాత్రమే ఒక కంటిలో కొంత ఇబ్బంది రావడం జరిగింది. వారికి పూర్తి స్థాయిలో ట్రీటుమెంటు జరిగింది. ఎవ్వరికీ చూపు పోలేదని ఖచ్చితంగా తెలియజేస్తున్నాను. సెలైన్ బ్యాటిల్ వల్ల కలిగిన ఇబ్బందిపై పూర్తి స్థాయిలో విచారణ చేయడం జరిగింది. రిపోర్టు కూడా సబ్మిట్ చేశారు. సెలైన్ సరఫరా చేసిన కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టి వాళ్ల మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఫర్దర్‌గా డిపార్టుమెంటుపరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## సాదా బైనామా పథకం క్రింద పట్టాల జారీ

ప్రశ్న నెం. 1479(79)

సర్వశ్రీ డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, పాతూరి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) సాదా బైనామాల ఆధారంగా పట్టాల మార్పిడి కోసం ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, దాని క్రింద అందిన దరఖాస్తుల సంఖ్య ఎంత, ఎన్ని మార్పిళ్లను నిర్వహించడమయింది, ఎన్ని దరఖాస్తులను తిరస్కరించడమయింది?

గౌ.న ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) తరఫున గౌరవ ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ ఈటల రాజేందర్):– (అ) అవునండీ

(ఆ) 11,19,203 దరఖాస్తులు అందాయి

11518 మార్పిళ్లను జరపడమయింది

193330 దరఖాస్తులను తిరస్కరించడమయింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, స్వయంగా మా గ్రామంలో ఈ సాదా బైనామీల మీద రిజిస్ట్రేషన్స్ అయ్యాయి. అటువంటి వాటికి సంబంధించి అప్లికేషన్స్ ఇచ్చినట్లయితే రెగ్యులరైజ్ చేస్తాం, మ్యుటేషన్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది, కానీ ఇప్పటి వరకు అది జరగలేదు. ఇచ్చిన అప్లికేషన్స్‌ని తిరస్కరించినట్లయినా ఉండాలి, లేదా యాక్సెప్ట్ చేసినట్లయినా ఉండాలి, ఏదీ జరగలేదు కాబట్టి ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే – సాదా బైనామీలకు మ్యుటేషన్ జరుగుతుందనే మాట చెప్పారు. మా రాష్ట్ర ప్రభుత్వం ఆవిధంగా చేస్తుందని మేము ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం. దాన్ని సులభతరం చేస్తారా? తహశీల్దారు కార్యాలయాలలో సాదా బైనామీలకు సంబంధించి మ్యుటేషన్

జరుగుతుందనే నమ్మకం కలిగేలా ఏమి చర్యలు తీసుకుంటున్నారో దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి: అధ్యక్షా, సాదా బైనామీల మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత గ్రామాలలో చాలా మంది చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. ఒక లక్షకు పైగా అప్లికేషన్స్ రిజెక్టు అయ్యాయని మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు. సాదాబైనామీలకు సంబంధించి మ్యుటేషన్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న క్రైటేరియా ఏమిటో తెలియదు. ఎందుకు అప్లికేషన్స్‌ను రిజెక్టు చేశారనే విషయంపై రైతులకు సమాచారం లేదు. దయచేసి ఆవిషయం గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్: (నామినేటెడ్) అధ్యక్షా, ఈ సాదా బైనామీలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు. 38(ఇ) సర్టిఫికేట్ క్రింద శంకర్‌పల్లి దగ్గర వెలిమల్లె గ్రామంలో రెండు వేల మందికి మూడు వందల ఎకరాలను 1975లో ఇవ్వడం జరిగింది. వీళ్లకు చదువురాని విషయాన్ని ఆసరాగా చేసు కొని 38(ఇ)సర్టిఫికేట్ క్రింద ఇవ్వక ముందే 1965లోనే వీళ్లంతా ఆ భూములను అమ్మినట్లు కొంతమంది మోసం చేశారు. మేము ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ పిటిషన్ కమిటీకి కూడా అర్జీ సమర్పించడం జరిగింది. ఈ విషయంపై చర్యలు తీసుకొని ఆ పేదవారికి న్యాయం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో పేద రైతాంగం భూములను ఒకరి నుంచి ఒకరు కొనుగోలు చేసినపుడు రిజిస్టర్ చేసుకునే సంప్రదాయం చాలా తక్కువ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకు న్నారు. ఎన్ని లక్షల ఎకరాల భూములైతే రిజిస్ట్రేషన్స్ లేకుండా ఉన్నాయో వాటి ధరలు పెరిగినప్పుడు అమ్మిన వారు మళ్లీ తిరగబ డుతున్నారు, కొన్నవారు అభద్రతకి గురవుతున్నారు, బ్యాంకులకు వెళ్లినపుడు కష్టమవుతోంది, ఈవేదన నుంచి రైతాంగాన్ని బయట పడేయాలనే గొప్ప సంకల్పంతో, మానవతా కోణంలో నిర్ణయం తీసు కున్నారు. జూన్ 02, 2014 నాటికి అంటే రాష్ట్రం ఏర్పడే నాటికి రైతాంగానికి సంబంధించి ఏ సాదా బైనామాలైతే ఉన్నాయో వాటి న్నింటికీ స్టాంపు డ్యూటీ లేకుండా టైటిల్ డీడ్స్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జీ.ఓ. నెం.153ని జారీ చేయడం జరిగింది. హెచ్ యండిఏ పరిధిలో గానీ, కుడా లాంటి ప్రాంతాలలో, మున్సిపా లిటీలలో ఇది వర్తించదు. ఇది కేవలం వ్యవసాయ భూములకు సంబంధించింది మాత్రమే. కానీ దీంట్లో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఎప్పుడో ముప్పై ఏళ్ల క్రితం తండ్రి అమ్ముకొని పోతే, ఆ భూమికి ఇప్పుడు ధరలు పెరగడంతో – మేము అమ్మలేదు, మాకు సగం డబ్బులే ముట్టాయని కొడుకులు ఆ భూమిని కొన్న వాళ్ల నుంచి వాపసు తీసుకున్న సందర్భాలున్నాయి. ఇది చాలా కాంప్లికేటెడ్ ఇష్యూ.

**11.20 ఉ.** గతంలో కూడా రైతాంగానికి ఇలాంటి టైటిల్ డీడ్ ఇచ్చే సందర్భంలో ఇలాంటి సమస్యలన్నీ ఉత్పన్నం అయినప్పుడు కాలక్రమంగా తగ్గించుకుంటూ, తగ్గించుకుంటూ ఇంప్రూవ్‌మెంట్ చేయడం జరిగింది. దానిని అడ్డం పెట్టుకొని సంవత్సరాల తరబడి ఒక వ్యాపారంగా మార్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ సమస్యలన్నీ దృష్టిలో పెట్టుకొని మళ్లీ వ్యాపారం కాకుండా, బ్రోకర్లకు ఆస్కారం లేకుండా, డబ్బుల ట్రాన్సాక్షన్ లేకుండా వారికి ఇబ్బందులు కలుగకుండా ఉండే పద్ధతుల్లో దీనిని ఎఫెక్టీవ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని కొన్ని విధివిధానాలను కఠినంగానే చేయడం జరిగింది. దానివల్ల కొంత సమయం తీసుకొని ఎంక్వైరీ చేసుకొని చేయడం జరుగుతోంది.

ఈ నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఒకగొప్ప సంకల్పంతో చేయడం జరిగింది. దాంట్లో కొంత జాప్యం అవుతున్న మాట వాస్తవం తప్ప, ఎక్కడ కూడా దీనిని చేయవద్దని ఏమీ లేదు. అంతే కాకుండా ఈమధ్య కాలంలో జిల్లాల విభజన కారణంగా కొన్ని రూరల్ మండలాలు కూడా హుడా, జిహెచ్ఎంసీ క్రింద వచ్చిన సందర్భాలున్నాయి. అలాంటి మండలాల గ్రామాల్లో ఉన్నటువంటి రైతాంగానికి కూడా వ్యవసాయ భూములు ఉన్నాయి. వాటిని కూడా చేయాలని చెప్పి ఈమధ్య కాలంలో ఆదేశాలివ్వడం జరిగింది. తప్పకుండా త్వరలోనే అనుకున్న ప్రకారంగా 11,19,203 దరఖాస్తులు ఏవైతే వచ్చాయో, వాటన్నింటిని పరిశీలించి ఎలిజిబిలిటీ ఉన్న అన్ని దరఖాస్తులను పూర్తి స్థాయిలో త్వరలోనే కంప్లీట్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో పిల్లాయిపల్లి వద్ద కాలువ మరమ్మత్తు పనులు

ప్రశ్న నెం.1649 (79)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) యాదగిరి భువనగిరి జిల్లాలోని పిల్లాయిపల్లి వద్ద కాలువ మరమ్మత్తు పనులు చేపట్టిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఎప్పటిలోగా పనులు పూర్తి చేయడమవుతుంది?

(ఇ) సదరు మరమ్మతు పనులకోసం కేటాయించవలసిన బడ్జెట్ వివరాలేమిటి?

గౌ.న సాగునీరు, మార్కెటింగ్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి (టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ&ఇ) పిల్లాయిపల్లి కాలువ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం రూ.133.35కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. సాంకేతిక మంజూరు, టెండర్లను పిలిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఒప్పంద షరతు ప్రకారం, ఒప్పందపు తేదీ నుండి 18 నెలల లోపల పనిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, రూ.133కోట్లు మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు మంజూరికి సహకరించిన గౌరవ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నల్గొండ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా, ముఖ్యంగా ఫ్లోరిన్ మహమ్మారిని ఎదుర్కొంటున్న మా మునుగోడు నియోజకవర్గంలో చౌటుప్పల్ ప్రాంతం నుండి పోయేటువంటి ఒక పిల్లాయిపల్లి కాలువ ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి మా జిల్లా మీద చల్లని చూపు ఉంటుంది, మా మంత్రి గారికి ప్రత్యేక శ్రద్ధ కూడా ఉంటుంది. అందులో అనుమానం ఏమీ లేదు. ఎందుకంటే, ఈ రూ.133కోట్లు మంజూరు చేయడంతోటే అర్థం అవుతుంది.

కానీ, ఈ పిల్లాయిపల్లి కాలువ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. దాని వెడల్పు కోసం అక్కడి రైతులు చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. చాలా సందర్భాల్లో రైతులు మంత్రిగారిని కలిసినప్పుడు గానీ, మంత్రిగారు ఒకటి, రెండు సందర్భాల్లో ఆ పిల్లాయిపల్లి కాలువను చూసినప్పుడు గానీ దాని వెడల్పు గురించి హామీ ఇవ్వడం జరిగింది. పిల్లాయిపల్లి కాలువ ద్వారా మల్కాపురం చెరువులోకి ఒక లిఫ్టు పెట్టాలనేటువంటి ప్రతిపాదన మీద చాలా సందర్భాల్లో చర్చించడం జరిగింది. దానిని పరిశీలించాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే పిల్లాయిపల్లి కాలువ ద్వారా కొద్దిగా ఎత్తుగా ఉన్నటువంటి తంగెడుపల్లి చెరువుకు కూడా లిఫ్టు ద్వారా నీరు అందించే ఆలోచన ఏమైనా ఉందా అనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, పిల్లాయిపల్లి కాలువ మూసీ నదీమీద చేసినటువంటి కాలువ. నిజంగా చెప్పాలంటే ఈ కాలువ నీరు మొత్తం పొల్యూటెడ్ నీరు. ఎలా అంటే, పరిశ్రమల నుండి వస్తున్న కెమికల్ వేస్టేజీ అంతా కూడా అందులో కలుస్తోంది. ఆ కెమికల్ వేస్టేజీతో కలిగినటువంటి మూసీనది నీరు పిల్లాయిపల్లి, బున్యాది గని, ధర్మారెడ్డి కాలువల నుండి దాదాపు ఐదువందల గ్రామాలకు నీరు ఇస్తున్నాము. కానీ, రాబోయే రోజుల్లో రూ.133కోట్లతో ఈ మూడు కెనాల్స్‌ని వెడల్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని ఈ కాలువల ద్వారా సంబంధిత ఐదువందల గ్రామాలకి అందజేసి ఆ ప్రాంతమంతా మంచినీటితో సస్యశ్యామలం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మూసీ నదీ ద్వారా వచ్చే నీరు ముఖ్యంగా నల్గొండ జిల్లాలోని భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, రామాయణ్‌పేట, చిట్యాల మండలాలకి ఆయకట్టు ఇస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు హరిత హారం కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జాతీయ రహదారిమీద మొక్కలు నాటడానికి జూలై 8, 2016న అక్కడికి వెళ్లినప్పుడు నల్గొండ జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు మరియు అక్కడి శాసనసభ్యులు అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈ పిల్లాయిపల్లి కాలువ వెడల్పు విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరినప్పుడు ఈయొక్క కాలువను పూర్తిస్థాయిలో వెడల్పు చేసి ఆయకట్టుకు నీరిస్తామని చెప్పి బస్సులో కూర్చున్న వెంటనే మాకు ఫోన్ చేసి 24గంటల్లో ఈ కాలువ వెడల్పుకు సంబంధించిన జీ.ఓ. విడుదల చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారి ఆదేశం మేరకు తేది.11.07.2016 నాడు పిల్లాయిపల్లి, బున్యాదిగని కాలువ, ధర్మారెడ్డి కాలువలను వెడల్పు చేసి అదనపు ఆయకట్టు ఇచ్చేవిధంగా, చెరువులను నింపేవిధంగా రూ.133కోట్లతో వెంటనే జి.ఓ. ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా కొత్తగా ఇచ్చినటువంటి శాంక్షన్ ప్రకారంగా దాదాపు 80 చెరువులకు నీరిచ్చేటువంటి అవకాశం ఉంటుంది. 5975ఎకరాలకు మైనర్ ఇరిగేషన్ క్రింద స్టెబిలైజేషన్, 16,525 ఎకరాలకు కొత్త ఆయకట్టు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇంకా డిస్ట్రిబ్యూటర్స్‌ని అంతా కూడా పెద్ద ఎత్తున పెంచి పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వడం జరుగుతుంది.

మల్కాపూర్, తంగెడుపల్లి చెరువులు ఎత్తు ప్రాంతంలో ఉన్నవి, వాటికి కూడా లిఫ్టు ద్వారా నీరందించాలని గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ కోరారు. తప్పకుండా వారియొక్క ప్రతిపాదనను పరిశీలించి సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకొని గౌరవ సభ్యులకి తెలియజేస్తాను.

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని మూడు కాలువలకు లింకు చేయాలని గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు అడిగారు. అది కూడా ఉంది. గంధమల్ల, బస్వాపూర్ రెండు రిజర్వాయర్లతోని ఆలేరు, భువనగిరి, రామన్నపేట ప్రాంతాలన్నీ కూడా సస్యశ్యామలం అయ్యేటువంటి అవకాశం ఉంటుంది. ఆ ప్రాంతాల్లో రెండు లక్షల

ఎకరాలకు నీళ్లు వచ్చినప్పుడు ఆటోమేటిక్‌గా సీపేజ్ వాటర్ కూడా దీనిలోకి వచ్చేటువంటి అవకాశం ఉంటుంది. దానిని కూడా పరిశీలిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## గోదావరి జలాల గరిష్ట స్థాయి వినియోగం

ప్రశ్న నెం. 1541(80)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ప్రతీ సంవత్సరం లక్షల క్యూసెక్కుల గోదావరి జలాలు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, 2016 సంవత్సరం వివరాలేమిటి?

(ఇ) రాష్ట్రంలో గోదావరి జలాల గరిష్ట వినియోగం కోసం తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఈ) గోదావరి జలాలను పంచుకోవడంలో అంతర్ రాష్ట్ర వివాదాలను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి?

గౌ.న సాగునీరు, మార్కెటింగు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు):- (అ & ఆ) 2016 సంవత్సరంలో ఇప్పటివరకు దాదాపు 2873 టిఎంసిల గోదావరి జలాలు సముద్రంలో కలిసాయి.

(ఇ & ఈ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, హైడ్రాలజీ & అంతర్ రాష్ట్ర అంశాలను దృష్టిలో ఉంచుకుని, లభ్యంగా ఉన్న నదీ ప్రవాహాల గరిష్ట వినియోగం కోసం ప్రాజెక్టులను రీ-ఇంజనీరింగ్ చేయడమయింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మా ప్రాంతమంతా కరువు ప్రాంతం. మొదటి నుండి కూడా యాతాల ద్వారా, మోటలు కొట్టి నీళ్లు తీసుకున్నాము. తరువాత ఇంతో, అంతో ఆయిల్ ఇంజన్లు పెట్టి నీళ్లు వాడుకున్నాము. ఇప్పుడిప్పుడే బోరుబావులతో నీటిని తోడి వ్యవసాయం చేసుకుంటున్నాము. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు మా ప్రాంతంమీద బాగా అభిమానం ఉన్నటువంటి వ్యక్తి కాబట్టి, మా ప్రాంతానికి గోదావరి నీటిని తీసుకువస్తామని చెప్పారు. సముద్రం పాలవుతున్న దాదాపు 2873టిఎంసీల గోదావరి నీటిని మళ్లించి మన ప్రాంతంలో కూడా కాలువల నీటి ద్వారా వ్యవసాయం చేసుకొనే సదుపాయం కల్పించాలని తపిస్తున్నాం.

కాబట్టి, దానికి అనుగుణంగా అంతర్ రాష్ట్ర వివాదాలను పరిష్కరించుకొని హైడ్రాలజీ అనుమతితోని కొత్తగా ప్రాజెక్టులు వచ్చాయి. అందులో భాగంగా సిద్ధిపేట జిల్లాలోని ఇమాంబాద్, గౌరెల్లి రిజర్వాయర్ల నుండి ఎప్పటిలోగా నీరందిస్తారో గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, పట్టిసీమ వాటా క్రింద మనకు రావాల్సిన నీటి విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి? పోలవరం ప్రాజెక్టుని ఇప్పుడున్న డిజైన్‌తో నిర్మిస్తే భద్రాచలం మరియు ఇతర ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. కాబట్టి, ఆ విషయంలో ప్రభుత్వం ఎన్‌జిటిలో పిటిషన్ వేసిన మాట వాస్తవమా? కాదా అందులో ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటనేది కూడా తెలియజేయాలి. అదేవిధంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ పూర్తిగా క్లోజ్ చేశారు. దేశం కోసం త్యాగం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ. కాబట్టి, సీతారామ సాగర్ ప్రాజెక్టుకి రాజీవ్ సీతారామ సాగర్ పేరు పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, 2873టిఎంసీల గోదావరి నీరు ఈ సంవత్సరం సముద్రంలో కలిశాయి. ఆ సముద్రంలో కలుస్తున్న నీరు మనకు దక్కాలనేది ప్రజల ఆకాంక్ష. 1990-91నుండి 2015-16వరకు ప్రతి సంవత్సరం సముద్రంలో కలిసినటువంటి నీటి లెక్క చూస్తే, యావరేజిగా 3,032 టిఎంసిల నీరు ప్రతి సంవత్సరం సముద్రంలో కలుస్తున్నాయి.

అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఈ గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రాణహిత ప్రాజెక్టులో రీ-ఇంజనీరింగ్ చేసుకుని, ప్రాణహిత నుంచి ఆదిలాబాదు జిల్లాకు దాదాపు 2,50,000 ఎకరాలకు నీరందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాము. గౌరవ మిత్రులు శ్రీ సుధాకర్ రెడ్డిగారు చెప్పిన విధంగా ఖమ్మం జిల్లాలోకూడా సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 10 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు మరియు స్టెబిలైజేషన్ ద్వారా ఖమ్మం జిల్లాలో నీరందించే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా దేవాదుల ప్రాజెక్టు విషయంలో గతంలో పంపులు 180 రోజుల పాటు నడుస్తాయంటే కనీసం 100 రోజులు కూడా నడవలేదు. తుపాకుల గూడెం దగ్గర బ్యారేజి కట్టి, గతంలో దేవాదుల ప్రాజెక్టులు 38 టిఎంసిల నీటిని కేటాయిస్తే, దానిని 60 టిఎంసిలకు పెంచుకుని, వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసే విధంగా ఈరోజున ప్రభుత్వం ముందుకు పోతోంది.

ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒక చారిత్రాత్మకమైన అగ్రిమెంటును చేసుకున్నారు. మొదటిసారిగా మన తెలంగాణ రాష్ట్రం కొత్తదైనా ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని, లెండీ ప్రాజెక్టు విషయంలో లోయర్

పెన్‌గంగ ప్రాజెక్టు, తమ్మిడిహట్టి బ్యారేజి, మేడిగడ్డ బ్యారేజి. ఈ నాలుగు బ్యారేజీల పైన అంతర్–రాష్ట్రనదీ జలాల కోసం ఒక ఒప్పందం చేసుకుని, ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారా గోదావరి నదీ జలాలను మన ప్రాంతానికి తీసుకువచ్చేందుకు మన తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఖమ్మం జిల్లాలో ఇమాంబాద్, గౌరెల్లికి ఆయకట్టుకు 2018వ సంవత్సరం నాటికి పూర్తి స్థాయిలో నీరందించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెడుతుంది. వారు సహకరించి భూసేకరణ త్వరగా చేస్తే, ఇంకా త్వరగా ముందుకు తీసుకురావడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

అదేవిధంగా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా పోలవరం ప్రాజెక్టు వస్తే, భద్రాచలం ముంపుకు గురవుతుందా అని, దానిపైన తెలంగాణా ప్రభుత్వం ఎన్‌జిటిలో కేసు వేసిందా అని అడిగారు. ఎస్. అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వంగా మాకు కొన్ని అనుమానాలున్నాయి. ఈ పోలవరం బ్యాక్ వాటర్ వల్ల వరద బాగా వచ్చినప్పుడు భద్రాచలం పట్టణానికి, రాములవారి దేవాలయానికి కూడా ముంపు వచ్చే అవకాశం ఉంది. దీనికి సంబంధించి ఒక బ్యాక్ వాటర్ స్టడీ గురించి జరగవలసిన అవసరం ఉంది. ఒక మంచి జాతీయ స్థాయి సంస్థతో, ఒక న్యూట్రల్ ఏజెన్సీతో ఈ బ్యాక్ వాటర్‌కు సంబంధించి స్టడీ చేయాలి. అప్పటివరకు ఈ పోలవరం పనులను ఆపాలని చెప్పి, మన తెలంగాణ ప్రభుత్వం ఈ ఎన్‌జిటిలో కేసు వేసింది. తెలంగాణ ప్రభుత్వం దానిమీద చాలా సీరియస్‌గా పోరాటం చేసి, భద్రాచలం దేవాలయాన్ని, పట్టణాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే, రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ఉద్యోగులలో దాదాపు మూడు లక్షల మంది ఉద్యోగులందరూ కూడా కాంట్రిబ్యూటరీ పింఛన్ పరిధిలోకే వస్తారు. అందులో భాగంగా ప్రతి నెలా వారి బేసిక్ పేలో పది శాతం, డి.ఏ.లో పది శాతం మొత్తాన్ని డిడక్ట్ చేస్తున్నారు. ఆ విధంగా డిడక్ట్ అయిన మొత్తాన్ని ఏ ఖాతాలో జమ చేస్తున్నారు, సంబంధిత నిధులను ఎట్లా వినియోగిస్తున్నారనే విషయంలో ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. అంత పెద్ద మొత్తంలో వస్తున్న అమౌంటికి సరైనటువంటి లెక్కలు లేవనే విషయంలో చాలామంది ఉద్యోగస్తుల్లో ఆందోళన ఉంది.

జి.పి.ఎఫ్ క్రింద డిడక్ట్ అయిన మొత్తం వివరాలు ప్రతి సంవత్సరం మార్చిలో జి.పి.ఎఫ్ స్లిప్ ద్వారా ఉద్యోగులందరికీ తెలియజేస్తారు. పాన్‌నెంబర్ ఇచ్చారు. కానీ, కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం క్రింద డిడక్షన్ అయిన మొత్తానికి సంబంధించిన వివరాలతో కూడిన స్లిప్స్ మాత్రం సదరు ఉద్యోగులకి అందజేయడం లేదు.

కాబట్టి, ఉద్యోగస్తుని యొక్క ఖాతాలో ఎంత జమ చేశారనే వివరాలు స్పష్టంగా తెలియజేయాలని గౌరవ ఆర్థిక శాఖా మాత్యులను మీద్వారా కోరుతున్నాను.

(B) శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, నల్గొండ జిల్లాకి సంబంధించిన మునుగోడు నియోజకవర్గంలో కొత్త మండలం కావాలని 1986లో మండలాల ఏర్పాటు జరిగినప్పుడే గట్టుప్పల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. ఆ గ్రామంలో దాదాపు 8వేల పైచిలుకు జనాభా ఉన్నటువంటి గ్రామం అది. మునుగోడు, మర్రి గూడెం, నారాయణపురం లాంటి మండల కేంద్రాలు ఆ గ్రామం నుండి ఎటు చూసినా దాదాపు 20కిలో మీటర్ల దూరంలో ఉంటాయి.

గట్టుప్పల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి మొదటి ముసాయిదాలోనే స్పష్టంగా చేర్చడం జరిగింది. చేర్చి, పోలీస్ స్టేషన్ బోర్డు, తహసిల్దారు బోర్డులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. దాంతో ఆ గ్రామస్తులు దసరా ముందు రోజే సంబరాలు చేసుకున్నారు. అధికారులు రేపు ప్రొద్దున వచ్చి ఆ కార్యాలయాలు ఓపెన్ చేస్తారని చెప్పడం జరిగింది. ఎందుకో, ఏ అధికారులు ప్రభుత్వాన్ని మిస్‌గైడ్ చేశారో తెలియదు కానీ, దసరా రోజు అది ఓపెనింగ్ జరగలేదు.

అయితే, దాదాపు 60, 65రోజుల నుండి ప్రజాస్వామ్య పద్ధతుల్లో అక్కడ నిరసనలు జరుగుతున్నాయి. అక్కడ ఒక పిల్లవాడు ఎమోషన్ అయి సూసైడ్ అటెంప్ట్ చేసుకోవడం కూడా జరిగింది. ఈ రాష్ట్రంలో జిల్లాల, మండలాల ఏర్పాటు సందర్భంగా న్యాయమైన డిమాండ్ ఎక్కడ ఉంటే అక్కడ జిల్లాలు, మండలాల ఏర్పాటు గౌరవ ముఖ్యమంత్రి గారు చేసుకుంటూ వచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ గ్రామాన్ని మండలంగా చేయాలని నిర్ణయించుకున్నారు.

భవిష్యత్తులో మండలాల ఏర్పాటు ప్రతిపాదన వచ్చినప్పుడు ఆ గట్టుప్పల్ గ్రామం ప్రజల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకొని గట్టుప్పల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినటువంటి ప్రత్యేక ప్రస్తావనలను నోట్ చేసుకోవడం

జరిగింది. సంబంధిత మంత్రివర్యులకి సమాచారం ఇవ్వడం జరుగుతుంది.

### 2. వాయిదా ప్రతిపాదన :

మిస్టర్ ఛైర్మన్ : మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు... రాష్ట్రంలో రైతు ఋణమాఫీ ఒకేసారి చేయక, ప్రైవేటు ఋణాలు దొరకక ఆ ప్రభావం వ్యవసాయ రంగంపై పడింది. నీళ్లు ఉండి కూడా ఎన్.ఎస్.పి. నుండి నీళ్లు విడుదల చేయకపోవడం, పెద్ద నోట్ల రద్దుతో యాసంగి పంటలపై ప్రభావం పడటం అరకొర ఉత్పత్తుల అమ్మకాలు, నగదు లావాదేవీల ఇబ్బందులు మొదలగు వాటి గురించి సమగ్రంగా చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

'టీ' విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11. 40 a.m. for 15 minutes for tea break)

12.00 మ. (తేనీటి విరామనంతరం సభ 12.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

### III. లఘు చర్చ

### కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్‌పై స్వల్ప వ్యవధి చర్చ సందర్భంగా వివరణ :

మిస్టర్ ఛైర్మన్ : కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్‌పై లఘు చర్చకు సంబంధించినటువంటి మంత్రులు......

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ ఛైర్మన్ గారికి మనవి చేసేది ఏమంటే, మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్ ఇన్‌చార్జ్‌గా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ గారు సభలో లేరు. ఇప్పటికే షాదీ ముబారక్ మీద చర్చించడం జరిగింది. అయినా, మీరు దాని గురించి చర్చిస్తామంటే మా అందరికీ సంతోషమే.

మిస్టర్ ఛైర్మన్ : రాష్ట్రపతి నగరంలో ఉన్నారు కాబట్టి అతనితో ప్రత్యేకించి ఒక క్యాబినెట్ మంత్రి ఉండాల్సిన అవసరం ఉంది. కాబట్టి, వారు గౌరవ రాష్ట్రపతి గారితో ఉన్నారు. అదేవిధంగా హోంశాఖ మంత్రిగారు, ఆర్థికశాఖ మంత్రిగారు, ఎక్సైజ్ శాఖ మంత్రిగారు ఇంతమంది సభలో ఉన్నారు. మంత్రి మండలికి సమానమైన బాధ్యత ఉంటుంది. ఎవరైనా మాట్లాడవచ్చు, ఎవరైనా రిపోర్ట్ చేయవచ్చు. కాబట్టి సభ్యులు దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో ప్రారంభించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కార్యక్రమాలపై సల్ప వ్యవధి చర్చకు అనుమతించినందుకు తమరికి, సభకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకించి దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు, వెనుకబడిన తరగతుల వర్గాల వారికి ఉన్న సమస్యలన్నింటినీ కూడా ఆలోచన చేయడం జరిగింది.

వారికి ఎక్కడెక్కడ ఎటువంటి ఇబ్బందులున్నాయి, ఏ ఏ వర్గాలను ఆదుకోవలసిన అవసరముందనే విషయంలో తెలంగాణ ప్రభుత్వం సుదీర్ఘమైన ఆలోచన చేస్తున్నది. ప్రత్యేకించి మహిళల సమస్యలు ఏమేమి ఉన్నాయనే విషయంలో ఆలోచన చేసి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమాల యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఎవరైతే సమాజంలో ఆర్థికంగా వెనుకబడి, వారి కుటుంబంలోని ఆడపిల్లలకి పెళ్లి చేయలేని పరిస్థితిలో ఉన్నారో వారికది ప్రధానమైన ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య. కొన్ని సందర్భాలలో బయటికి చెప్పుకోలేక వారికి వారే humiliationకి గురవుతున్న పరిస్థితి. ఆయా వర్గాల వారు ఆడపిల్ల పుడితే ఇంటికి లక్ష్మీ వచ్చిందని, మంచిగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది.

అందులో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ఆడ పిల్లలు వివాహం కొరకు ఎవరైతే ప్రభుత్వానికి ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకుంటారో, ఆ దరఖాస్తు క్రింద వారి వివాహానికి రూ.51,000/-లను ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలనే ఒక మంచి ఉద్దేశంతో 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ పథకం ద్వారా దళితులు, గిరిజనులు, మైనారిటీ వర్గాల ప్రజలు వారి ఆర్థికపరిస్థితినిబట్టి గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 ఆదాయం, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 ఆదాయం ఉన్న వారు ఎవరైతే పిటిషన్ పెట్టుకుంటారో, వారందరికీ వివాహానికి సంబంధించి నియమ-నిబంధనలకు లోబడి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకున్నది. ముందుగా ఈ కార్యక్రమాన్ని దళితులు, గిరిజనులు, మైనారిటీలకే పరిమితం చేసి, ప్రభుత్వంపైన ఎంత ఆర్థిక భారం పడే అవకాశముందో చూసుకున్న తరువాత ప్రభుత్వం యొక్క ఆర్థిక వనరులను కూడా అంచనా వేసుకున్న తరువాత 2016-17 ఆర్థిక సంవత్సరానికి ఈ కార్యక్రమాన్ని

విస్తరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వందశాతం పారదర్శకంగా ఆధార్‌తో అనుసంధానం చేసి ఆన్‌లైన్ పోర్టల్‌ద్వారా అమలుచేయడం జరుగుతోంది.

ప్రారంభంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల ద్వారా ఈ పథకాలను ఎంపిక చేసినప్పటికీ ప్రాక్టికల్‌గా మనకు వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడు మళ్లీ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లకి అధికారాలు ఇస్తూ దీనిని కేంద్రీకరించడం జరిగింది. అదేవిధంగా 2014-15 సంవత్సరంలో 5,377 మంది ఎస్సీలకు, 2,533 మంది ఎస్టీలకు, 5,779 మంది మైనారిటీలకు మొత్తం 13,689 లబ్ధిదారులకు ఈ పథకాన్ని అమలు చేయడం జరిగింది. అలాగే 2015-16 ఆర్థికసంవత్సరంలో 30,561 మంది ఎస్సీలకు, 18,168 మంది ఎస్టీలకు, 27,543 మంది మైనారిటీలకు మొత్తం కలిపి 76,182 మంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. అలాగే 2016-17 సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు 14,913 మంది ఎస్సీలకు, 8,137 మంది ఎస్టీలకు, 9,463 మంది మైనారిటీ సోదరీమణులకు ఈ పథకం ద్వారా నిధులను మంజూరు చేసి వారికి చేయూతనివ్వడం జరిగింది.

అదేవిధంగా 2016-17 సంవత్సరానికి ప్రభుత్వం కేటాయించిన రూ.200 కోట్ల మొత్తంలో షెడ్యూల్డ్ కులాలకు రూ.82 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. ఆర్థికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు కూడా 2016 ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ, దాదాపు రూ.300 కోట్ల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. ఇప్పటి వరకు 6,750 మంది లబ్ధిదారులకు ఈ పథకాన్ని చేకూర్చడం జరిగిందని, తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ అంశంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొదట మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమం పేదవారికి ఒక ఆసరా కల్పించే పథకం. మేమందరం ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నాం. అలాగే అందులో జరుగుతున్న లోపాలు కూడా సరిదిద్దుకుంటూ పోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కార్యక్రమాలు పాత విధానంలో బ్యాంకు ఆన్‌లైన్ విధానం ద్వారా వధువుకు ఆయా సంక్షేమశాఖ నేరుగా రూ.51,000/-లను జమ చేస్తుంది. కొత్త విధానంలో వధువు తల్లి పేరిట చెక్కు విడుదల చేసి జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎంఎల్‌ఏల ద్వారా మళ్లీ స్టేట్ ఎక్స్‌చెకర్‌కి వచ్చి రీబ్యాక్ అయి అప్‌లోడ్ అయిన తరువాత ఇవ్వడం జరుగుతోంది.

మొదటిది – ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, ఇబిసి, మైనారిటీలకు వర్తించే పథకమని చెప్పారు. ఇవ్వాళ పెరుగుతున్న ధరలు, అంతర్జాతీయ ఆయిల్ మార్కెట్ వ్యవహారాలు ఇటువంటి చాలా ఇబ్బందులున్నాయి. కాబట్టి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద వర్గాలకు ఈ పథకం ద్వారా ఇచ్చే ఆదాయ పరిమితిని పెంచమని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

రెండవది – మాకు కూడా కొన్ని రిక్వెస్ట్‌లు వస్తుంటాయి. యంపిలకు కూడా కొన్ని రిక్వెస్ట్‌లు వస్తుంటాయి. ఈ కేటగిరిలో ఎంఎల్‌ఏలను పెట్టుకుంటూనే, ఎంఎల్‌సిలను, ఎంపిలను ఈ కేటగిరిలో చేర్చితే బాగుంటుందనేది మీ ద్వారా గౌరవ మంత్రిగారికి, రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

గత ప్రభుత్వాలు వారి వారి స్థాయినిబట్టి 2013-2014 సంవత్సరంలో బంగారుతల్లి పథకం ద్వారా రూ.15,000/- తరువాత రూ.25,000/- వారికి ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం కూడా కొన్ని పెళ్లిల్లకు సాయం అందించడం, తరువాత వక్ఫ్‌బోర్డు మైనారిటీ డిపార్ట్‌మెంట్ వారు రూ.25,000/- వరకు ఇవ్వడం జరిగింది.

అలాగే షాదీ ముబారక్ పథకంలో కొంతమంది రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా పరిధిలో సుల్తానాబేగం అనే ఒక మహిళ పేరుమీద మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన తహీరుద్దీన్ అనే సీనియర్ అసిస్టెంట్ రాంగ్ ఎంట్రీ చూపించి, రాంగ్ ఫొటోగ్రాఫ్ పెట్టి, చివరకు పెళ్లికార్డు కూడా నకిలీది ప్రింట్ చేయించి ఇవ్వడం జరిగింది. ఇటువంటి విషయాలు ఏసిబి పరిధిలో చాలా జరిగాయి.

అదేవిధంగా బహదూర్‌పురలోని మహమ్మద్ జహీద్ అలీ విషయం కూడా ఈ సంవత్సరం మార్చి 24వ తేదీన విచారణలో బయటపడింది. ఇటువంటి మంచి కార్యక్రమాలకు మీ-సేవలో ఆపరేటర్లు, రెవెన్యూ మినిస్ట్రీ, మైనారిటీ డిపార్ట్‌మెంట్ అధికారులు కొంతమంది ఉండి దీనిలో రాంగ్ ఎంట్రీ చూపించుకుంటూ, రాంగ్ ఫొటోస్ చూపించుకుంటూ ఇటువంటి పనులు చేస్తున్నారు. కాబట్టి ఫ్రీక్వెంట్ మెకానిజం, కంప్లీట్ మెకానిజం, వెరిఫికేషన్ మెకానిజం, ఆడిట్ మెకానిజం, విజిలెన్స్ మెకానిజం ఉండాల్సిన అవసరముందని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ఇంకా చాలా మంది ఇటువంటి పనులు చేస్తున్నారు. వారి వివరాలకు సంబంధించిన సమాచారాన్ని నేను సేకరించడం జరిగింది. ఈ పథకం విజయవంతం కావాలంటే మోనిటరింగ్ మెకానిజం ఇంకా బలోపేతం చేయవలసిన అవసరముంది. పక్కదారి పడుతున్న

ఇటువంటి అనేక సంఘటనల గురించి చెబితే మీరు కోట్ చేయడానికి దాదాపు 20 నుండి 25 నిమిషాలు పడుతుంది. అలాగే Frequently assessment చేయాల్సిన అవసరముంది. అవకతవకలకు పాల్పడుతున్న వారి మీద కఠినంగా చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాను. ఆ విధంగా ఈ పథకాలు పక్కదారి పట్టకుండా అనుకున్న టార్గెట్‌ను చేరుకునేటట్లు చూడాల్సిన అవసరముంది. అలాగే అలకేషన్‌లో కూడా ఎప్పుడైతే మీరు ఆదాయ పరిమితి పెంచారో, ఆ విధంగా వచ్చే బడ్జెట్‌లో కూడా కొంత అలకేషన్ పెంచవలసిందిగా మేము డిమాండు చేస్తున్నాం. గతంలో కేంద్రంలో UPA-I, UPA-II ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా మైనారిటీలకోసం సచార్‌కమిటీ సిఫారసుతో ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు బాగా జరగాలంటే లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు పోవాలని తెలియజేస్తూ, మీరు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పురాణం సతీష్‌కుమార్ :(స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, ఈ అంశంపై మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో ఒక కుటుంబంలో ఆడపిల్ల పుట్టిందంటే విషాదవాతావరణం నెలకొనేది. గతంలో ప్రధానిగా స్వర్గీయ ఇందిరాగాంధీగారు ఈ దేశాన్ని పరిపాలించిన సందర్భం ఉన్నది. ఆడపిల్ల అంటే వివక్ష ఇంకా ఈ సమాజంలో ఉన్నది. అందుకు కారణం ఆడపిల్ల పుడితే పెళ్లి చేయడానికి తల్లిదండ్రులకు భారమవుతుంది.

కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టకపోయినా కూడా ఇటువంటి పరిస్థితిని గమనించి, ప్రజల అవసరాలను గుర్తించి, వారి అభీష్టం మేరకు సమాజంలో లింగ వివక్షను రూపుమాపాలంటే ఆడపిల్ల పెళ్లికి సాయం చేయాలని, ఒకమనసున్న మహారాజుగా ఈ పథకాన్ని తీసుకురావడం చాలా సంతోషం. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**12.20 ు.** అధ్యక్షా, ఒక సామాజిక ఉద్యమ కారుడు, హేతువాది, పెళ్లి అంటేనే పారిపోయే వ్యక్తి నారదాసు లక్ష్మణరావుగారు పెళ్లి చేసుకున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

2014-2017వ సంవత్సరం వరకు కళ్యాణలక్ష్మి పథకం కింద దాదాపు 1,22,384 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.51,000లు రికార్డ్‌స్థాయిలో అందజేయడం జరిగింది. దాదాపు రూ.498.14 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనిలో ముస్లిం మైనారిటీలకు షాదీ ముబారక్ పథకం కింద దాదాపు 36,000 మంది లబ్ధిదారులకు రూ.38,000/-ల చొప్పున అందజేసే కార్యక్రమాన్ని ఈప్రభుత్వం చేపడుతోంది. గతంలో రూ.15,000/-లు మాత్రమే ఇచ్చేవారు. దానిని ఇప్పుడు రూ.51,000/-లకు పెంచడం జరిగింది. గతంలో నగదు రూపేణ కాకుండా సామాగ్రి రూపంలో ఇచ్చేవారు.

ఈనాడు ప్రభుత్వం కేసీఆర్‌గారి నాయకత్వంలో దానిని చెక్కు రూపంలో తల్లి పేరు మీద ఇవ్వడం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకే కాకుండా ప్రజల కోరిక మేరకు బీసీ, ఈబీసీ, తెల్లరేషన్ కార్డు ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం కల్పించడం జరుగుతుంది. ఆడపిల్ల పుడితే తెలంగాణ తల్లి పుట్టిందని సంతోషపడే సందర్భాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. అందరూ ఈ పథకానికి సంపూర్ణ మద్దతు తెలిపి, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మరొకసారి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

గత 6 మాసాల నుండి ఈ కళ్యాణ లక్ష్మీ పథకంలో బిల్లుల చెల్లింపులు ఆలస్యంగా జరుగుతున్నాయి. దయచేసి మంత్రివర్యులు దీనిని గమనించి పెండింగ్ ఏదైతే ఉందో తొందరగా క్లియర్ చేయాలని వారిని ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

جناب سید الطاف حیدر رضوی(Janab Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! یہ شادی مبارک اور کلیان لکشمی اسکیم کے بارے میں آج جو discussion رکھا گیا ہے، اس پر آپ نے مجھے بات کرنے کا موقع دیا۔ صاحب! یہ اسکیم آج شادی مبارک کے نام سے یا کلیان لکشمی کے نام سے جو چلائی جا رہی ہے، یہ اسکیم آج کافی popular ہو چکی ہے۔ پچھلے دو سال میں اس کی popularity کو دیکھ کر اس میں بجٹ بھی enhance کیا گیا۔ پچھلے سال صرف 100 کروڑ روپے announce کیا گیا تھا، اور اس وقت بھی reappropriation کر کے اس میں کچھ بڑھایا گیا۔ صاحب! ہم کو جو figures دئے گئے ہیں، نوٹ کے ذریعہ سے، BCs کو بھی اس میں شامل کیا گیا، تین سو کروڑ کا بجٹ اس میں رکھا گیا، اور estimated 58,820 beneficiaries اس اسکیم سے فائدہ اٹھائیں گے، یہ بھی کہا گیا ہے۔ اس میں شادی مبارک میں 150 کروڑ بجٹ دیا گیا ہے، SCs کے لئے 200 کروڑ، STs کے لئے 88 کروڑ، اس طریقہ سے جملہ اسکیم کے تحت SCs, STs, BCs and minorities کو ملا کر 738 کروڑ روپے دئے گئے ہیں جس کے لئے میں حکومت تلنگانہ کو مبارکباد دیتا ہوں۔ ساتھ میں یہ کہنا چاہوں گا کہ یہ شادی مبارک کی اسکیم جو یہاں پر آئی، یہ دراصل 2005 میں Minorities Welfare Committee کے ذریعہ سے جو جئے پور کے دورہ پر تھی، اس وقت راجستھان میں اس قسم کی اسکیم چل رہی تھی، اس کا recommendation کیا گیا، اور mass marriages کے نام پر اس اسکیم کو یہاں پہلے جو آندھرا پردیش تھا، اس میں لایا گیا

۔ظاہری بات ہے چونکہ اسکیم کو صحیح طریقہ سے implement نہیں کیا گیا، اس میں جو جو بھی چیزیں کر سکتے تھے، اس میں
improvement نہیں لانے کی وجہ سے کافی حد تک اس میں problems ہوئے، پہلے پندرہ ہزار رکھا گیا تھا، پھر پچیس ہزار کیا گیا
،لیکن سی ایم چندرا شیکھر راؤ صاحب نے اس میں جو potential دیکھا، غریب لوگ جس طریقہ سے پریشان رہتے ہیں، خاص طور پر
SCs, STs, BCs and minorities میں تو 51,000 per marriage, one time جو یہ اسکیم لائی گئی
ہے، اس کو پہلے بھی ہم نے ہماری پارٹی کی جانب سے بہت appreciate کیا اور support کیا۔ اسکیم کے اندر، چونکہ اسکیم نئی تھی،
اس کے guidelines وغیرہ جو پہلے frame کئے گئے، ظاہری بات ہے کہ جب کوئی نئی چیز رہتی ہے تو اس میں problems بھی
ہوتے ہیں تو اسی طریقہ سے اس کے اندر ہم ہی نے اس بات کو اٹھایا تھا کہ اس میں middlemen کا involvement زیادہ ہو گیا
ہے، اور اس کے اندر اسکیم کا پورا فائدہ غریبوں تک نہیں پہنچ رہا ہے، تو اس وقت بھی سی ایم صاحب نے اس کو دیکھتے ہوئے فوری اس کو اے
سی بی کو hand over کر کے اس میں صحیح کرنے کی کوشش کی ہے۔ اس چیز کو بہتر سے بہتر بنانے کے لئے جو efforts حکومت تلنگانہ
لے رہی ہے، اور غریبوں تک فائدہ پہنچانے کے لئے میں اس کو پورا support کرتا ہوں۔ ساتھ میں یہ کہنا چاہوں گا کہ آج جو حالات
ہیں، خاص طور پر جو present situation ہے، چونکہ آج آپ نے پچھلے سال کے جو figures دئے ہیں، SCs, STs
and minorities کے، اس میں پہلے سال میں SCs میں جو beneficiaries تھے، total beneficiaries were
14,913 for the year 2016-17 جبکہ 2015-16 میں 30,000 تھے، تو آپ اگر فرق دیکھیں گے، چونکہ پہلا سال تھا،

اور پانچ ہزار ہی تھے، اس کے بعد ایک دم there was a huge five times increase in it. With that,
you can understand how popular these schemes have become. تو اس میں اس سال میں
چاہتا ہوں کہ بجٹ کو فوری طور پر release کرنا چاہئے۔ اسمبلی میں ہمارے فلور لیڈر کے مطالبہ پر سی ایم صاحب نے اقلیتوں کے لئے
green channel کے ذریعہ بجٹ کو استعمال کرنے کے لئے جو provision بنایا تھا، ہم اس کے لئے بھی شکر گزار ہیں، لیکن اس بار
اب اقلیتوں کا جو present figure دیا گیا ہے، وہ amount جو spend ہوا ہے، وہ 48.26 crores ہے جبکہ بجٹ ہے
150 crores کا۔ تو ابھی ہم 1/3rd ہی بجٹ استعمال کر پائے ہیں اور تیسرا کوارٹر ختم ہو رہا ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے
گزارش کروں گا کہ اس میں جلد سے جلد زیادہ سے زیادہ رقم release کریں۔ اس میں یہ نہیں بتایا گیا ہے کہ total
applications کتنے آئے۔ آپ بتا رہے ہیں کہ beneficiaries کتنے ہیں، کیونکہ اگر آپ پچھلے سال سے
compare کریں گے تو اقلیتوں کے اندر بھی جو لوگ apply کئے ہیں، اور جس کو پچھلے سال فائدہ ہوا تھا، وہ ہیں in financial
year 2015-16 and 27,453 were the beneficiaries. Now, this year Sir, it has so
far been 9,463. تو آپ اس کو دیکھ سکتے ہیں کہ سیدھا سیدھا 1/3rd کا فرق ہے۔ تو اگر آپ اس کو پورا کرنا چاہتے ہیں، میں نہیں
کہوں گا کہ بجٹ exceed ہوگا یا نہیں، لیکن پورا 150 crores کا بجٹ utilize ہونا چاہئے۔ جہاں تک میرے علم میں ہے، ہماری
information ہے، there are still about 15,000 applications for minorities alone in
Shadi Mubarak scheme. تو اگر جلد سے جلد یہ بجٹ release ہوتا ہے، تو ان کو بھی فائدہ ہوگا۔ اور اس سے ہٹ کر
BCs کے لئے آپ نے جو provision بنایا ہے اس میں، میں اس کا بھی خیر مقدم کرتا ہوں اور امید کرتا ہوں کہ ان تمام چیزوں سے یہ
middlemen کا مسئلہ ختم ہوگا۔ کیونکہ یہاں confusing چیزیں ہو رہی ہیں۔ انکوائری کے لئے چونکہ محکمہ اقلیتی بہبود میں اسٹاف
نہیں ہے، verification جو ہوتا ہے، per application، پہلے پولیس کو دیا گیا، پھر پولیس سے واپس لے لیا گیا، ریونیو والوں کو

information ہے، there are still about 15,000 applications for minorities alone in
Shadi Mubarak scheme. تو اگر جلد سے جلد یہ بجٹ release ہوتا ہے، تو ان کو بھی فائدہ ہوگا۔ اور اس سے ہٹ کر
BCs کے لئے آپ نے جو provision بنایا ہے اس میں، میں اس کا بھی خیر مقدم کرتا ہوں اور امید کرتا ہوں کہ ان تمام چیزوں سے یہ
middlemen کا مسئلہ ختم ہوگا۔ کیونکہ یہاں confusing چیزیں ہو رہی ہیں۔ انکوائری کے لئے چونکہ محکمہ اقلیتی بہبود میں اسٹاف
نہیں ہے، verification جو ہوتا ہے، per application، پہلے پولیس کو دیا گیا، پھر پولیس سے واپس لے لیا گیا، ریونیو والوں کو
دیا گیا ایم آر او کے ذریعہ، تو وہاں پر بھی verifications میں issues ہیں۔ آپ اس میں جتنا ہو سکتا ہے verification کو
simplify کروائیے۔ اور ایک اور practical problem میں بتانا چاہ رہا ہوں کہ ہمارے پاس جو غریب لوگ ہوتے ہیں، جو
slums میں رہتے ہیں، lack of knowledge کی وجہ سے، بعض بچوں کے لئے اس اسکیم میں compulsory Work
Certificate پوچھا جا رہا ہے، حالانکہ آدھار کارڈ ہے، ووٹر آئی ڈی کارڈ ہے، راشن کارڈ ہے جو Food Security Card ہوتا
ہے، ایسے کئی identify proofs ہوتے ہیں جن میں Date of Birth mention ہوتی ہے، لیکن اس کے باوجود MROs
strictly Birth Certificates پوچھ رہے ہیں۔ تو اس میں ہوتا یہ ہے کہ بعض بچے جو گھر ہی میں پیدا ہوتے ہیں، پڑھائی لکھائی
نہیں ہونے کی وجہ سے ان کے پاس دواخانوں کی پوری formalities نہیں ہوتی ہیں، تو ان کے پاس Birth Certificate نہیں
ہوتا۔ تو ہم کو جو شکایات آ رہی ہیں، میں حکومت کے سامنے رکھ رہا ہوں کہ اس میں Date of Birth کا جو proof ہوتا ہے، اس کے

اندر اگر وہ پڑھ رہے ہیں تو اسکول کا Bonafide Certificate لے لیجئے، یا پھر اگر education سے بھی باہر ہیں، تو اس میں
آدھار کارڈ ہوتا ہے، آدھار کارڈ کو اگر قبول کیا جائے گا تو میں سمجھتا ہوں کہ بہت اچھا ہوگا۔ اور اسی توقع کے ساتھ کہ بجٹ پورا استعمال ہوگا
شادی مبارک اسکیم میں، اچھی اسکیم ہے، ہم اس کو پورا support کرتے ہیں اور appreciate کرتے ہیں۔ آپ نے مجھے اس پر
بولنے کا موقع دیا، I thank you very much Sir.

శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావు: అక్టోబర్2, 2014న ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెళ్లికాని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సుమారు రూ.51,000/-లు అందజేస్తామని ప్రకటించడంతో రాష్ట్రమంతటా సంబురాలు జరుపుకున్నారు. కన్నది తల్లిదండ్రులైనప్పటికి మా బాధ్యత ప్రభుత్వం తీసుకుంటున్నదని వారు సంతోషించారు. ఈ పథకానికి పెద్దపీట వేయడం జరిగింది.

ముఖ్యంగా మైనారిటీలకు సంబంధించిన అనేక సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నది. దీనిలో స్కాలర్‌షిప్స్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, రీ-యింబర్స్‌మెంట్, మైనారిటీ రెసిడెన్షియల్, ఫ్ మినిస్టర్ ఓవర్‌షిప్ స్కాలర్ షిప్స్, education Development minorities, మైనారిటీ స్టడీ సర్కిల్, Training Unemployed Youth మొదలైన కార్యక్రమాలను అమలు పరుస్తూ చివరకి షాదీ ముబారక్ అనే పథకాన్ని రూపొందించడం జరిగింది. అదే విధంగా ఎస్సీలకు కూడా స్కాలర్

షిప్స్, భూమి కొనుగోలు, సబ్ ప్లాన్ ఈ విధంగా ఎన్నో పథకాలను రూపొందించారు.

ఈ పథకం వచ్చిన తరువాత మంత్రిగారి స్టేట్‌మెంట్ ప్రకారం 2014-15వ సంత్సరంలో దీనిని ప్రకటించాము. కాబట్టి, దాని ఫలితాలను 2015-16వ సంవత్సరంలో ఎస్సీ లబ్ధిదారులు 30,561 అంటే దాదాపుగా 30 వేల కుటుంబాలకు ఆర్థికంగా వారిని ఆదుకోవడం జరిగింది. అదే విధంగా ఎస్టీ లబ్ధిదారులు 18,168 మంది, మైనారిటీల వర్గానికి చెందిన లబ్ధిదారులు 27,453 మందికి ప్రయోజనం చేకూర్చాము. మొత్తం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సుమారు 1,24,000 లబ్ధిదారులకు లాభం చేకూరింది. అదే విధంగా రూ.635 కోట్లను 2014 — 2016వ సంవత్సరం వరకు ఖర్చు పెట్టడం జరిగింది.

ఈ ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఏవిధంగా వచ్చిందో నేను ఒక వెబ్‌సైట్‌లో చూడటం జరిగింది. దానిని సభ్యులతో పంచుకోదలచుకున్నాను.

2002వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు బహుశా ఎమ్మెల్యేగా ఉన్నారు. మమత నాయక్ మరియు రుక్మిణమ్మ అనే దంపతులు వరంగల్ జిల్లాలోని గ్రామంలో, చిన్న గుడిసెలో నివసించేవారు. వారికి ముగ్గురమ్మాయిలు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు ధ్వంసమైనది. పిల్లలకు పెళ్లి చేద్దామని దాచుకున్న డబ్బు రూ.50,000 కాలి పోవడం జరిగింది. ఈ సంఘటనను కేసీఆర్‌గారికి తెలపడం జరిగింది. వారు వెంటనే స్పందించి, మానవతా దృక్పథంతో వారికి భరోసా ఇచ్చి సుమారు రూ.1.00 లక్ష ఇచ్చి పెళ్లి చేయించారు. ఆరోజు వచ్చిన ఆలోచనే ఈనాటి కళ్యాణ లక్ష్మీ పథకం రూపకల్పనకు నాంది పలికిందని చెప్పవచ్చు.

అందరిని ఆదుకోవాలనే ఆలోచన ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మైనారిటీకి సంబంధించిన ఒక పైలట్ అమ్మాయికి రూ.25.00 లక్షలు ఇవ్వడం జరిగింది. రెండు, మూడు సంవత్సరాలలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందంటే దీని వెనకాల ముఖ్యమంత్రిగారి పాత్ర ఎంతో ఉందని అర్థమవుతుంది.

వెనుకబడిన వర్గాలైన ఈ లబ్ధిదారులకు చదువు రాని కారణంగా వారు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అడిగేది కేవలం జనన ధృవీకరణ పత్రం మాత్రమే. ఇది ఎందుకు అడుగుతున్నారంటే వారు 18 సంవత్సరాలకు పైన ఉండాలి. అలా లేని పక్షంలో చట్టవిరుద్ధమైన చర్యగా భావించబడుతుంది. ఎవరికైతే రూ.2,00,000 లోపు సంవత్సర ఆదాయం ఉంటుందో వారికి ఈ ప్రయోజనం చేకూరుతుంది. అదేవిధంగా రూరల్ ఏరియాలో అయితే సంవత్సరపు ఆదాయం రూ.1,50,000గా నిర్ణయించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలంతా సంతోషంగా సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతోనే ముందుకు సాగుతోంది. రానున్న రోజుల్లో ఇంకా చక్కని పథకాలు రావాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

**12.40 ను.** శ్రీ ఎన్. రామచంద్ర రావు: (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) అధ్యక్షా, కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ అనే అంశంపై జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నిజానికి ఈ రెండూ వేర్వేరు పథకాలు కావు. ఈ కాలంలో ఆడపిల్ల పెళ్లి అనేది చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. దేశంలో అనేక ప్రభుత్వాలు అనేక పథకాలతో ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో ఆడపిల్ల పుట్టగానే లక్షరూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసే పథకం ప్రవేశపెట్టారు. దానిపేరు “లాడ్లీ లక్ష్మి యోజన” అంటే ఆడపిల్ల పుట్టుకతోనే ఆమెను లక్షాధికారిని చెయ్యాలనే ఉద్దేశంతో, బిలో పావర్టీ లైన్‌లో ఉండే ఆడపిల్లకు ఈ రకమైన సహాయం అందజేస్తున్నారు. అలాగే ప్రధాన మంత్రిగారు “బేటి బచావో, బేటి పడావో” అనే పథకంతో లక్షలాది మంది ఆడపిల్లలకు సహాయంగా నిలబడుతున్నారు. ఆ రకంగానే తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ యొక్క షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మీ అనే పథకాలతో ముందుకు వెళుతూ ఉండడం అభినందనీయం. పేదవారి ఇళ్లలో పెళ్లిళ్లు మంచిగా జరగాలి, వారికి ఎటువంటి కష్టం రాకూడదు అనే మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకాలను స్వాగతిస్తున్నాను. అయితే ఈ విషయంలో దళారీలు, మధ్యవర్తులు చేసే అవకతవకల వలన ఈ పథకం మీద కొంత మచ్చ పడడం జరిగింది. ఈ పథకాలను ఎవరూ విమర్శించడానికి లేదు. అయితే ఈ సందర్భంగా కొన్ని విషయాలను మీ ముందుకు తీసుకురాదలచాను.

గౌరవ సభ్యులు శ్రీ రజ్వీగారు చెప్పినట్లు ప్రతి సంవత్సరం లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ, ప్రజల అభిమానం చూరగొంటున్నది. బిలో పావర్టీ లైన్‌లో వచ్చే లబ్ధిదారులు చాలా మంది ఉన్నారు. ఈ సందర్భంగా నాకు ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ కావాలి.

క్రిస్టియన్లు కూడా మైనారిటీల పరిధిలోకి వస్తారు. మరి వారిని ఏ విధంగా కవర్ చేస్తున్నారు? అలాగే సిక్కులు కూడా మైనారిటీ పరిధిలోకి వస్తారు. వాళ్లలో కూడా పేదతనం ఉంటుంది. వాళ్లని కళ్యాణ లక్ష్మీ క్రింద చూపుతారా, లేక షాదీ ముబారక్ పరిధిలోకి

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, ఈ షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మీ అనే అంశం పై జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు దాటింది. షాదీ ముబారక్ పథకాన్ని మేము 2008లో ప్రవేశపెట్టామని మిత్రులు చెప్పారు. కాని అది కేవలం మైనారిటీలకు మాత్రమే ఉద్దేశించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు వర్తింపజేయలేదనుకుంటాను. కాని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నాటి ఉద్యమ నాయకుడు నేటి మన ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు ములుగు నియోజక వర్గంలో పాదయాత్ర జరుపుతున్న సమయంలో మొత్తం గిరిజన తండా అగ్ని ప్రమాదానికి గురికావడం జరిగింది. అప్పుడు నేను, శ్రీ కర్నె ప్రభాకర్‌గారు మరియు మంత్రి శ్రీ జగదీష్‌రెడ్డిగారు ఆ నాడు ముఖ్యమంత్రిగారితో పాటు ఉండటం జరిగింది. అప్పుడు గిరిజనులు శ్రీ కెసిఆర్‌గారి దగ్గరకు వచ్చి, తమ గుడిసెలు కాలిపోయాయని, పెట్టెలో తాము దాచుకున్న డబ్బు నలభైవేల వరకు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని చెబుతూ, మా అమ్మాయి పెళ్లి ఎలా చెయ్యాలని చెప్పుకుని, ఏడవడం జరిగింది. అప్పుడు మేము వారి కుటుంబ సభ్యుల మాదిరిగా వారిని ఓదార్చి, పెళ్లి జరిగేలా చూశాము. ఆ రోజుల్లోనే మన ముఖ్యమంత్రిగారు ఆ పెళ్లికి ఒక లక్షరూపాయల ధన సహాయం చేసి, తన పెద్ద మనసును చాటుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

2008లో మైనారిటీలకు ఇచ్చిన స్కీం మంచిదే. వారికి అందజేసిన వస్తువులు, సామాన్లు జుమ్మేరాత్ బజార్ నుండి కొనుక్కొని వచ్చినవి. వారం రోజులలో పలంగ్ విరిగిపోయేది. బాసన్లకి పది రోజులలో చిల్లులు పడేవి.

2004 ఎన్నికలలో నేను దేవరకొండ అభ్యర్థిగా, శ్రీ కర్నె ప్రభాకర్ మునుగోడు అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీనుండి పోటీ చేయడం జరిగింది. అక్కడ గిరిజనుల పరిస్థితులను మేము కళ్లారా చూడటం జరిగింది. ఆడపిల్ల పుట్టగానే అమ్ముకోవడమా, లేక వడ్ల గింజతో వారిని చంపడమా అనే విధంగా ఉండేది. ఈ విధంగా ఎందుకు చేస్తున్నారని నేను వారిని ప్రశ్నించాను. అప్పుడు వారు చెప్పారు మాకు ఆడపిల్ల పెళ్లి చేయడం చాలా భారం అవుతుంది. ఇప్పుడు కట్నాలు అడుగుతున్నారు. అందుకే వాళ్లు ఆడపిల్లలను కోడిపిల్లలను అమ్మినట్లు అమ్ముకునేవారు. ఐదు వందల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల ధరకు వారు తమ ఆడపిల్లలను అమ్ముకున్నట్లు పేపర్లలో అనేక సంఘటనలు వచ్చాయి. తరువాత మన ముఖ్యమంత్రిగారు మంచి ఆలోచన చేసి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మొదట ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీలకు ఉండే ఈ పథకాన్ని బిసిలకు కూడా వర్తింపజేయడం జరిగింది. ఈ కళ్యాణ లక్ష్మీ పథకం దేశంలోనే గొప్ప పథకంగా మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చింది.

నేను తాండాల పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ గిరిజనులు నాతో చెబుతుంటారు మా పెద్ద కొడుకు కెసిఆర్ మాకు మంచి పథకం పెట్టాడు అని. వాళ్లలో నాకు ఎంతో ధైర్యం కనిపించింది. ఈ పథకం ద్వారా అందజేసే రూ.51,000తో పెళ్లి జరిగిపోతుంది. దేవరకొండ, అచ్చంపేట వంటి ప్రాంతాలలో గిరిజన కుటుంబాలలో ఇరవై, ఇరవై ఐదు వేలతో పెళ్లిళ్లు జరిగిపోతాయి. ఇటువంటి పరిస్థితులలో రూ.51,000 ఇవ్వడం మామూలు విషయం కాదు. ఈ కౌన్సిల్ సభలో కూర్చుని ఉన్నాడు ఆ నాటి పీపుల్స్‌వార్ అగ్రశ్రేణి నాయకుడు, తెలంగాణ ఉద్యమసమయంలో పెద్దన్న పాత్ర పోషించాడు. షాదీ ముబారక్ పథకానికి ఆకర్షితులై మొన్ననే పెళ్లి చేసుకున్న శ్రీ నారదాసు లక్ష్మణరావుగారికి నా అభినందనలు తెలుపుతున్నాను. షాదీ ముబారక్ నిజంగా చాలా గొప్ప పథకం. ఈ పథకం అమలు గురించి అధికారులు కూడా చాలా అంకితభావంతో పనిచేస్తున్నారు. మైనారిటీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ శ్రీ ఉమర్ జలీల్‌గారు, ట్రైబల్ సెక్రటరీ శ్రీ సోమేష్‌కుమార్‌గారు ఎప్పుడూ గిరిజనుల సంక్షేమం గురించి ఆలోచిస్తుంటారు. అలాగే శ్రీ అజయ్ మిశ్రాగారు ఎస్సీల సంక్షేమం గురించి ఆలోచిస్తూ, పథకాలను పకడ్బందీగా అమలుచేయడంలో నిమగ్నమై ఉంటారు. చివరగా మా సోదరులు శ్రీ ఫారూక్ హుస్సేన్‌గారు చెప్పినట్లు ఎక్కడైతే అవకతవకలు జరుగుతాయో, అక్కడ గట్టి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఒకరిద్దరిని జైలుకు పంపితే అటువంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఉంటాయని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

1.00 మ. శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడిన అంశాల జోలికి పోకుండా నేరుగా రెండు, మూడు క్వశ్చన్స్ సంబంధిత ముగ్గురు మంత్రివర్యులను అడుగుతాను. పురాణం సతీష్‌కుమార్, యం.యస్. ప్రభాకర్ రావు, రాములు నాయక్ గార్లు మాట్లాడుతూ – ఈ స్కీమును ఇప్పుడే ప్రవేశపెట్టినట్లుగా చెప్పుకుంటూ వచ్చారు. కానీ 2006లో టిటిడి

కళ్యాణ మండపంలో ఈ స్కీముని స్టార్ట్ చేశారు. పేద హిందూ ఆడపిల్లలకి పెళ్లిళ్లకి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టారు. 2007లో నేను మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నపుడు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు నన్ను పిలిచి – షబ్బీర్, పేద హిందూ ఆడ పిల్లలకు ఏవిధంగానైతే కార్యక్రమాన్ని ప్రభుత్వపరంగా అమలు చేస్తున్నామో, అదే విధంగా మీరు కూడా వక్ఫ్‌బోర్డు ద్వారా పేద ముస్లిం ఆడపిల్లల పెళ్లిళ్లకి ఆర్థిక సహాయం చేయవచ్చు కదా అన్నారు. అప్పుడు నేను ఏమన్నానంటే – మా వక్ఫ్‌బోర్డు దగ్గర డబ్బులు లేవు సార్, మా వక్ఫ్‌బోర్డు ఇన్‌కమ్ కేవలం రూ.5కోట్లు మాత్రమే, ఆవిధంగా చేయలేమన్నాను. అంత పెద్ద వక్ఫ్‌బోర్డు ఉండి కూడా ఎందుకు చేయలేరంటూ అదనంగా మరో రూ.5కోట్ల నిధులు మంజూరు చేసి పేద ముస్లిం ఆడపిల్లల పెళ్లిళ్లకి ఆర్థిక సహాయం చేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

غریب مسلم لڑکیوں کے لئے mass marriages of the poor Muslim girls کا پروگرام شروع کیا گیا۔ اس وقت
پندرہ ہزار روپے دئے [illegible] 2012-13 میں اس کو
25,000 روپے کیا گیا۔

ఈ స్కీము అమలు చేయడం మొదలుపెట్టిన తర్వాత టెక్నికల్‌గా కొన్ని సమస్యలు వస్తాయి. ముందు 15వేలు పెట్టాం, తర్వాత రూ.25వేలు చేశాం. అయితే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.51వేలు చేశారు, సంతోషం. ఇది మంచి స్కీము, చాలా పాపులర్ అయింది, మీరు బాగా పబ్లిసిటీ చేశారు, దాని వల్ల చాలా అప్లికేషన్స్ వచ్చాయి. వరుసగా మూడు సంవత్సరాలు చూసుకుంటే – 2014–15లో షాదీ ముబారక్ మైనారిటీలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్స్, సిక్కులకు, అదే విధంగా కళ్యాణ లక్ష్మిని యస్సీ, యస్టీలకు వర్తింపజేశారు. ఈవిధంగా మైనారిటీలు, యస్సీయస్టీలకు ఈ రెండు వర్గాలకే ముందు వర్తింపజేశారు. అయితే అందరూ ఇదే హౌస్‌లో రెప్రజెంట్ చేస్తే, నేను కూడా మాట్లాడడం జరిగింది, ముఖ్యమంత్రి గారు 2016–17 బడ్జెటులో బి.సి., ఓబిసి లను కూడా ఇన్‌క్లూడ్ చేస్తామని అదే రోజు చెప్పారు. చెప్పినట్లుగా ఇన్‌క్లూడ్ చేశారు, ధన్యవాదాలు, ఆమేరకు జీ.ఓ.జారీ చేసి రూ.300కోట్లు ఇచ్చారు. గత సంవత్సరం బడ్జెటును చూస్తే, ఇచ్చిన దాంట్లో 30శాతం నిధులు మాత్రమే ఖర్చు అయ్యాయి. ఈ సంవత్సరానికి వస్తే బిసి లకు రూ.300కోట్లు ఇచ్చారు, ఇప్పటి వరకు 24వేల అప్లికేషన్స్ వచ్చాయి, శాంక్షన్ చేసింది 6వేలు మాత్రమే. ఇంకా 17వేల పైన అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయి. రూ.300కోట్ల బడ్జెటులో ఖర్చు చేసింది రూ.34కోట్లు మాత్రమే. అంటే కేవలం 12శాతం మాత్రమే. ఈ రాష్ట్రంలో 50శాతం పైన ఉన్న బిసి లకు కేవలం 12శాతం డబ్బులు రిలీజ్ అయ్యాయి. వారికి ఇప్పటి వరకు బడ్జెటులో కనీసం 50 శాతం కూడా రిలీజ్ కాలేదు. రెండు నెలలైతే ఈ బడ్జెట్ పూర్తవుతుంది, కొత్త బడ్జెటు వస్తుంది. నేను రాజకీయంగా మాట్లాడడం లేదు, 52శాతం ఉన్న బిసీలకు 12శాతం నిధులు రిలీజు చేశారు కాబట్టి తక్షణమే మిగతా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. యస్టీలకు రూ.88కోట్లు మన బడ్జెటులో చూపించాం, కానీ రిలీజ్ చేసింది రూ.44కోట్లు మాత్రమే, అంటే 49శాతం రిలీజ్ అయింది. ఫర్వాలేదు, బిసి, యస్సీలతో పోల్చుకుంటే వీళ్లకు యస్టీ కార్పోరేషన్ ద్వారా 49శాతం రిలీజ్ చేశారు.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ శ్రీ నేతి విద్యాసాగర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇకపోతే దళితులకు రూ.200కోట్ల బడ్జెటుంది. అందులో ఖర్చు అయింది మాత్రం రూ.76కోట్లు. యస్సీలకు సంబంధించి 31శాతం మాత్రమే ఖర్చయింది. ఇక రెండు నెలలు మిగిలి ఉంది. యస్సీలకు మిగిలిన 69శాతం నిధులు ఎలా? ఎప్పుడు ఆ ఎమౌంట్స్ రిలీజ్ చేస్తారు? బిసి, యస్సీ యస్టీ వెల్ఫేర్ స్కీములలో ఇదొక భాగం. మీరు ఈ వెల్ఫేర్ స్కీముల మీద దృష్టి పెట్టకుండా ఇతర కార్యక్రమాలకు నిధులు డైవర్ట్ చేస్తున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, కానీ మా డిమాండ్ ఏమంటే – వీళ్లందరికీ రెండు, మూడు, నాలుగు క్వార్టర్ల నిధులు రిలీజ్ చేయమని కోరుతున్నాం.

ఇక మైనారిటీలకు సంబంధించి ఈ షాదీ ముబారక్ చాలా పాపులర్ అయింది. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు బాగా చేస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం 25వేల అప్లికేషన్స్ వస్తే

[illegible] applications کو آپ نے clear کیا۔ [illegible] 48 کروڑ روپے release کئے
[illegible] آپ نے 30% ہی release کئے۔ Minorities کے لئے 30%، Tribal کے لئے 49%، SC کے لئے 31% [illegible]
BC کیلئے 12%۔ اس کے بعد [illegible] مہینے میں بجٹ ہے۔ میرا یہ مطالبہ ہے کہ SC, ST, BC and other OBCs کو
آپ نے amount [illegible] 100% [illegible] green channel سے دیجئے۔ green channel، red
channel [illegible] carry forward [illegible]۔۔۔

మంత్రిగారిని కోరేదేమంటే .. ఈ షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకంలో ఎంతమంది ఫ్రాడ్ చేశారు, ఎన్ని కేసులు బుక్ అయ్యాయి? రెండు – కేసులు బుక్ అయిన వారిలో ఎంతమందిని అరెస్టు చేశారు? ఎంత మంది నుంచి రికవరీ చేశారు? కేసులు నడుస్తున్నాయి, ఉన్న అప్లికేషన్స్‌ని క్లియర్ చేయలేమని ఆపేస్తున్నారు. ఫ్రాడ్ చేసిన వాళ్ల మీద కేసులు బుక్ చేయండి, అరెస్టు చేయండి, రికవరీ పెట్టండి.

ముఖ్యంగా సంబంధిత అధికారులు కొల్యూడ్ కాకపోతే ఏజెంటు ఏమీ చేయలేడు. అధికారులు ఏజెంట్లతో కొల్యూడ్ అయిన తర్వాత ఎటియంలకి సంబంధించి డూప్లికేట్‌ని తయారు చేస్తున్నారు, అమ్మాయి పేరు మీద డబ్బులు తీస్తున్నారు, అమ్మాయి తల్లి దండ్రులకు పర్సంటేజీ ఇస్తున్నారు, మిగిలింది వీళ్లు తినేస్తున్నారు. ఇప్పుడున్న కేసులన్నీ ఇలాంటివే. దయచేసి ఆన్సర్ చెప్పండి, ఇప్పటి వరకు ఎన్ని కేసులు బుక్ అయ్యాయి, ఎంతమందిని అరెస్టు చేశారు, ఎంత మంది నుంచి రికవరీ చేశారు? రికవరీ పేరు మీద ఈ అప్లికేషన్స్ అన్నీ పెండింగులో ఉండిపోయాయి. డిసెంబరు అయిపోతోంది, జనవరి, ఫిబ్రవరి ఈ రెండు మాసాలలో టార్గెట్ పూర్తి కావాలంటే కష్టం. ఈ బడ్జెటులో రూ.738కోట్లు పెట్టారు, ఇప్పటి వరకు ఖర్చయింది రూ.200కోట్లు, అంటే 30శాతం కంటె తక్కువ ఖర్చయింది. ఇది మంచి స్కీము, నేరుగా లబ్ధిదారునికి చెందే స్కీము. ఎవ్వరికీ కూడా అభ్యంతరం లేదు. ఆచరణలో తప్పకుండా ఇబ్బందులు వస్తాయి, ఆవిధంగా వచ్చినపుడు యాక్షన్ తీసుకోండి, మార్పులు చేయండి.

لڑکی کے نام پر دے رہے تھے شادی ہونے کے بعد لڑکی ہو رہی ہے تو ماں کے نام پر دیا جا رہا ہے اس میں کوئی اعتراض نہیں ہے ضرور جب زمین پر جائیں گے تو کچھ شکایات آتے ہیں change کچھ ہمیں کوئی اعتراض نہیں ہے لیکن ہم چاہ رہے ہیں کہ یہ حکومت کا flagship programme ہے، over publicity کے آپ لوگ کلیان لکشمی اور شادی مبارک کی تو thousands and lakhs of applications آئے ہوئے ہیں clear کر کے funds نہیں release ہوئے Luckily یہاں فنانس منسٹر صاحب بھی ہیں، میں ہمارے فنانس منسٹر صاحب سے بھی کہوں گا کہ آپ بھی ایک backward class سے ہیں BC کی only 12% release ہوا ہے آپ آج کی رات میں جا کر فنانس والوں سے بات کر کے ان چاہوں والوں کے جو باقی تین قسطیں ہیں ان کو release کروائیے۔ Thank you.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రారంభించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై జరిగిన చర్చలో పలువురు మిత్రులు .. సర్వశ్రీ సుధాకర్ రెడ్డి, పురాణం సతీష్‌కుమార్, రజ్వీ, యంయస్. ప్రభాకర్ రావు, రామచంద్రరావు, ఫారూఖ్ హుస్సేన్, రాములు నాయక్, షబ్బీర్ అలీగార్లు పాల్గొన్నారు. ముందుగా ఈ చర్చలో పాల్గొన్న మిత్రులందరికీ కూడా నేను ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి అందరూ కూడా మద్దతిస్తూ మంచి సూచనలు కూడా ఇచ్చారు. తప్పకుండా వాటన్నింటినీ ప్రభుత్వం పరిగణన లోకి తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ స్కీము ఎలా ప్రారంభమైందనే విషయంపై గౌరవ సభ్యులు కొంత చర్చ చేశారు. వాస్తవానికి ఏమి జరిగిందో ఒక మాట నేను కూడా చెప్పవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ వాస్తవమే. ప్రతిరోజు మొత్తం జిల్లా ఎడిషన్స్‌తో సహా న్యూస్ పేపర్లు చదివే అలవాటు గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉంది. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా వారు ఒక పేపర్‌కి సంబంధించి హైదరాబాదు జిల్లా ఎడిషన్ చదువుతున్నపుడు అందులో – ఒక చెత్తకుండీ దగ్గర పసికందు శవాన్ని పందులు పీక్కుతిన్నాయనే వార్తను చూశారు. చూసిన తర్వాత, ఆఫీసుకి రాగానే సంబంధిత అధికారులను, అందుబాటులో ఉన్న మంత్రులతో ఒక చర్చ ఓపెన్ చేశారు. నేను గతంలో కూడా ఇలా చూశాను, ఈరోజు కూడా అదే జరుగుతోంది, ఏమిటి కారణం? తొమ్మిది నెలలు మోసి కన్నవాళ్లు ఎందుకు అలా వదిలేస్తున్నారు, ఏమిటి కారణమని ఇంటెలిజెన్స్ అధికారులతో సహా అందరితో ఆరేడు గంటలు చర్చ చేశారు. ఆడపిల్ల అని తెలిసి ఆ తల్లి బాధాకరమైనప్పటికీ ఆ రకంగా వదలేసి పోయిందన్నది ముఖ్యమంత్రి గారి దృష్టిలోకి వచ్చింది. ఎందుకు ఆడపిల్లలను ఆవిధంగా వదిలేస్తున్నారనే చర్చతో మొదలై, గౌరవ సభ్యులు రాములు నాయక్‌గారు చెప్పినట్లు, ఆడపిల్లల అమ్మకాలు, ఆడపిల్లలకి పెళ్లిళ్లు చేయలేమనే అవమానంతో ఆత్మహత్య చేసుకున్న తల్లిదండ్రులు ... వీటన్నింటి మీద ముఖ్యమంత్రిగారు ఒక సుదీర్ఘ చర్చ చేశారు. చివరికి ఆ చర్చ సారాంశం ఏమంటే – అది పెళ్లి దగ్గరకు వెళ్లి ఆగిపోయింది.

ఆడపిల్ల పుడితే పెళ్లి చేయడం భారం అవుతుందని ఆ పిల్లని పురిటిలోనే వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలు పెంచి తర్వాత బాధ పడేదాని కన్నా మొదటిరోజే వదిలించుకుందామని బాధతో నిర్ణయం తీసుకున్నపుడు, ఈ దారుణాన్ని ఆపాలనే ఉద్దేశంతో, ఆడపిల్ల పుడితే మా ఇంటికి మహాలక్ష్మీ వచ్చిందనే సంతోషాన్ని పంచుకునే పద్ధతిలో మనం సమాజానికి ఒక ధైర్యం ఇవ్వాలని ముఖ్యమంత్రిగారే స్వయంగా చర్చ చేసి, ఒక పెళ్లి చేసుకోవడానికి ఎంత ఎమౌంటు అవసరం అవుతుంది, కనీస అవసరాలకు ఎంత అవుతుందో చర్చ చేసి, పది వేలు ఇద్దాం, 20వేలు, 30వేలు ఇస్తే సరిపోతుందని.. ఈవిధంగా ఎన్నో రకాలుగా ప్రతిపాదనలు వచ్చినా, గౌరవంగా పెళ్లి చేసుకోవాలంటే కనీసం రూ.50వేలు అవసరం అవుతుందని ముఖ్యమంత్రిగారు స్వయంగా ఆలోచన చేసి తీసుకున్న కార్యక్రమం ఈ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం. అంతకు ముందు ఏమి స్కీములున్నాయో వారు ఆసందర్భంగా ఆలోచన చేయలేదు. ఈరాష్ట్రంలో అందరికీ తెలుసు, అది డిమాండున్న ఇష్యూ కాదు, ఎన్నికల ఇష్యూ కాదు. ఈ సమాజంలో ఉన్న ప్రతి రుగ్మతను తుడిచేసే బాధ్యత ప్రభుత్వానికి, మనమీద ఉందని ముఖ్యమంత్రిగారు భావించి, ఒక మానవతా కోణంలో ఆలోచించి ఇంత గొప్ప కార్యక్రమాన్ని తీసుకున్నారని తెలియజేస్తున్నాను.

వాస్తవానికి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ముఖ్యమంత్రిగారు ఉద్యమ నాయకునిగా ఉన్నపుడు గానీ, అంతకు ముందు శాసనసభ్యునిగా ఉన్నపుడు గానీ, తన దగ్గరకి వచ్చిన ఎంతోమంది పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించారు. వారి దగ్గర లేకపోయినా ప్రక్కన ఉన్న మిత్రుల దగ్గర తీసుకుని ఇచ్చేవారు, నాకు తెలిసిన వాళ్లు, వాళ్లకు ఏదైనా సహాయం చేయాలని చెప్పి తన దగ్గరకు వచ్చిన వాళ్లకు ఆర్థిక సహాయం చేసిన విషయం మనందరికీ తెలుసు. ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ సమాజంలోని రుగ్మతలను తొలగించే బాధ్యతను ఒక మానవీయ కోణంలో ఆలోచించి తీసుకున్న ఈగొప్ప కార్యక్రమానికి మద్దతు ఇచ్చినందులకు సభలోని అన్ని పార్టీల సభ్యులకు నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

గౌరవ ప్రతిపక్షనాయకులు బడ్జెట్ రిలీజెస్ గురించి అడిగారు. బడ్జెట్ రిలీజ్‌కి సంబంధించి ఎటువంటి ఆటంకం లేదు. బిసి లకు సంబంధంచి రూ.106కోట్లు ఇప్పటికే రిలీజ్ అయింది. ఖర్చు మాత్రం రూ.34కోట్లు అయింది కానీ గౌరవ సభ్యులకు తెలియవలసిన విషయం ఏమంటే – దీనికి ఇంత బడ్జెటే పెట్టాం, ఇంత వరకే మేము ఇచ్చి ఊరుకుంటామన్నది లేదు. 2015-16లో ఏవైతే పూర్తి స్థాయిలో లెక్కలు వచ్చాయో వాటిని దృష్టిలో పెట్టుకొని అంత కంటె కొంచెం ఎక్కువ ఎమౌంటుకి బడ్జెటులో ప్రొవిజను పెట్టుకోవాలి కాబట్టి దాన్ని ప్రొవిజనల్ బడ్జెటుగా పెట్టుకున్నాం. ఎందుకంటే ఎట్టి పరిస్థితుల్లో వచ్చిన అప్లికేషన్స్‌ని బడ్జెటు లేదని తిరస్కరించకూడదని, అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకుంది. దానికి బడ్జెట్ లిమిట్ లేదు. కొంచెం ఎక్కువగానే పెట్టుకున్నాం. పెళ్లిళ్లు చేసుకోవడానికి అప్లికేషన్స్ పెట్టుకున్న వారిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈస్కీము వర్తిస్తుంది, అందులో ఎలాంటి సందేహం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు ఒక విషయాన్ని ప్రస్తావించారు. ప్రధానంగా ఈ కేసులకు సంబంధించి ఇప్పటికి 54కేసులను బుక్ చేయడం జరిగింది. వీళ్లందరి మీద చర్యలు తీసుకుంటున్నాం. మొట్టమొదట వరంగల్ జిల్లాలో ఒక సంఘటన జరిగిందని ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చింది. ప్రభుత్వ పథకాలలో చాలా వరకు లీకేజీలుంటాయనే విషయం మనందరికీ తెలుసు. కాంట్రాక్టు పనుల్లో ఇతరత్రా పొరపాట్లు జరుగుతాయని మనకి తెలుసు. ఇంత గొప్ప స్కీము, ఇంత మంచి ఉద్దేశంతో పెట్టిన పథకంలో కూడా దుర్మార్గులు ఇలా చేస్తున్నారా అని ముఖ్యమంత్రిగారు చాలా బాధ పడ్డారు. వెంటనే ఎవ్వరూ అడగకుండానే ఎసిబి కి ఆర్డర్ చేశారు. దొంగలెవరో పట్టి శిక్షించాలని, ఎవ్వరినీ వదిలి పెట్టకూడదని మొత్తం 42వేల అప్లికేషన్స్‌ని స్క్రీనింగ్ చేస్తే ఇప్పటి వరకు 54కేసుల్లో దొంగలు దొరికారు. వీళ్లందరి మీద కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడో లోపం ఉంది, ఇంకా దీన్ని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని బాగా చర్చ చేసి, ఏ పద్ధతిలో చేస్తే ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా వుంటుందని చర్చ చేసిన తర్వాత ఆర్డీఓలకు అధికారం ఇవ్వాలని, ఇంకా పారదర్శకత వస్తుందని భావించాం. ప్రజాప్రతినిధులుగా మనం కూడా దీని మీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని, ప్రతి రోజూ మనకి గ్రామస్థులతో సంబంధాలుంటాయి కాబట్టి మనం దృష్టిసారిస్తే ఎవ్వరూ తప్పుడు సర్టిఫికేట్ పెట్టే అవకాశం లేకుండా ఉంటుందని, దానికి గౌరవ శాసనసభ్యుల సంతకం కూడా తీసుకుంటే చెక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వారితో కూడా సంతకం తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

1.20 మ. అంతే కానీ, ఇందులో గౌరవ ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, గౌరవ సభ్యులు గానీ ఎవరు కూడా సిఫారసు చేయాల్సిన అవసరం లేదు. శాసన పరిషత్తు సభ్యులు రకరకాలుగా ఎన్నుకోబడుతారు కాబట్టి వారికి ఆ అవకాశం లేదని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. శాసనసభ్యులకి ప్రత్యేకంగా ఒక టెరిటరీ ఉంటుంది, వారు ప్రత్యక్షంగా అక్కడ ఉండి చూసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆ దరఖాస్తులను చెక్ చేయడం కొరకు, కేవలం పారదర్శకత కోసం మాత్రమే వారిని తీసుకోవడం జరిగింది.

దరఖాస్తులను కూడా వారానికి ఒకసారి పరిశీలించాలని, దరఖాస్తుల మంజూరి కూడా గౌరవ శాసనసభ్యులకి, శాసన పరిషత్తు సభ్యులకి తెలియజేయాలని కోరాము. అటువంటప్పుడు సదరు పిల్లల పెళ్లిళ్లకు హాజరై వారిని దీవించడానికి అవకాశం ఉంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

రూ.1.50లక్షలు మరియు రూ.2.00లక్షలు ఉన్న ఉమ్మడి ఆదాయాన్ని ఇంకా పెంచే ఆలోచన ఉన్నదా అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. వాస్తవానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటికి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి ఆదాయ పరిమితిని, రూ.60వేల నుండి రూ.75వేల ఉన్న వారిని గురించి మన ప్రభుత్వం ఆలోచన చేసి, వారికి వస్తున్న ఆదాయాలు, పెరిగిన ధరలు, రోజూ వారి కూలీల ఆదాయాన్ని అంచనా వేసిన తరువాతనే గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి రూ.2.00లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

ఈ పథకంలో ఎస్సీ/ఎస్టీలకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అనే తేడా ఏమీ లేకుండా అందరికీ కూడా రూ.2.00లక్షల ఆర్థికపరమైన పరిమితి ఉందనే విషయం గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. పెండింగ్ కేసులకు వెంటనే మంజూరు చేయాలని గౌరవ సభ్యులు శ్రీ పురాణం సతీష్‌కుమార్ గారు అడిగారు. వాస్తవానికి కూడా మధ్యలో ఈ కేసుల పరిశీలన కొరకు కొద్దిగా ఆలస్యం అయింది. ఎవరికీ ఇస్తే, ఏ డిపార్టుమెంట్‌కి ఇస్తే ఎక్కువ పారదర్శకత ఉంటుందనే విషయాన్ని ఆలోచన చేయడం. ఈలోపల జిల్లాల విభజన రావడం వల్ల కొంచెం ఆలస్యం జరిగిన మాట వాస్తవం.

గౌరవ ప్రతిపక్షసభ్యులు ఏదైతే పర్సంటేజీలతో విడుదల చేశారనే అనుమానం వ్యక్తం చేశారో, ఆ పర్సంటేజీలతో ఎలాంటి సంబంధం లేదు. అర్హత కలిగి ఉండి, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తిస్తుంది. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ ఎన్.రాంచందర్ రావు గారు అడిగినట్లుగా క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులకు కూడా ఈ పథకం వర్తింపజేయాలని కోరుతున్నారు. అలాగే అర్చకులకు సంబంధించి కూడా వారు లేవనెత్తడం జరిగింది. ప్రాథమికంగా దీంట్లో ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారం పడుతుందనేది చూసుకోవడం కొరకు, మొదట సమాజంలో అతి ఎక్కువ పేదరికం అనుభవిస్తున్నటువంటి దళితులు, మైనారిటీలు, గిరిజనులను తీసుకొని 2014-15 సంవత్సరంలో అక్టోబరులో మొదలు పెట్టాము.

సంవత్సరం మధ్యలో అంటే అక్టోబరులో మొదలు పెట్టాం కాబట్టి, 2015-16లో పూర్తిస్థాయిలో లెక్కలు వచ్చే సందర్భం ఉందని ఆలోచించి. పూర్తిస్థాయిలో లెక్కలు అందిన తరువాత వెనుకబడిన తరగతుల వారికి ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం చేస్తూ, అదే సందర్భంలో ఓ.సి.ల్లో కూడా వెనుకబడి తెల్లరేషన్ కార్డులు కలిగిన వారు ఎవరైతే ఉంటారో వారందరికీ కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాము.

ఇప్పటికే, చాలామంది ఈ పథకంలో లబ్ధిదారులు అయ్యారు. అది అర్చకులా, వెలమలా, రెడ్లా అనే తేడా లేకుండా రూ.1.50లక్షలు మరియు రూ.2.00లక్షల లోపు ఆదాయం కలిగి ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా ఈ పథకం అమలు చేస్తున్నాము. వయస్సు సర్టిఫికేట్‌కి సంబంధించి కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. మైనర్ల వివాహాన్ని చట్టం అనుమతించడం లేదు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, అదొక సాంఘిక దురాచారంగా మనం భావిస్తున్నాము. ప్రభుత్వం కూడా రాజ్యాంగం ప్రకారం చేయాల్సిన అవసరం ఉంది. వయస్సుకు సంబంధించి మన ప్రభుత్వం ఆధార్ నెంబరునే ఆధారంగా తీసుకుంటున్నాము. దరఖాస్తులను కూడా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే విధంగా పెట్టాం.

ఈ పథకం మంచి ఉద్దేశ్యంతో తీసుకున్న పథకం. ఇది సమాజానికి, అంతటికీ కూడా ఉపయోగపడుతూ, నిజంగా కూడా తల్లిదండ్రులకు ఒక గొప్ప రిలీఫ్‌ని ఇస్తున్న పథకం ఈ పథకం.

వాస్తవానికి గౌరవ సభ్యులు కోరినట్లుగా, గౌరవ ముఖ్యమంత్రి గారు 2015-16 నివేదిక చూసిన తరువాత ఇంకా ఎవరైనా తెలియక, ఈ పథకాన్ని ఉపయోగించుకోకుండా రాకుండా ఉంటున్నారా? అట్ల ఉండడానికి వీలు లేదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకునే పద్ధతుల్లో ప్రచారం చేయాలి మనం ఒక మంచి ఉద్దేశంతో తీసుకున్న పథకం అని అందరికీ కూడా తెలియాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా ఇష్టంగా తీసుకున్న పథకం. కాబట్టి, ఎటువంటి pilferage లేకుండా, అవకతవకలు జరగకుండా పారదర్శకంగా అందాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు అన్ని చర్యలు చేపడుతున్నారు. వారే ఎప్పటికప్పుడు ఈ పథకాన్ని సమీక్షచేస్తున్నారు. ఎంత ఎక్కువమంది లబ్ధి పొందితే ముఖ్యమంత్రి గారు అంత సంతోషపడుతున్నారనే విషయం కూడా తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఇది వారి ఇష్టపూర్వకంగా చేసిన కార్యక్రమం కాబట్టి, ఈ కార్యక్రమాన్ని ఇంకా మంచిగా అమలుచేస్తాం. దరఖాస్తు కూడా పెళ్లిరోజు కంటే నెల రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలని చెప్పాం. ఎందుకంటే, పెళ్లిరోజుకి ఆ ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించగలిగితే వారికి సంతోషం ఉంటుందని చెప్పాం. కొంతమంది ఆలస్యంగా దరఖాస్తు చేసుకోవడం వంటి కారణాల చేత కొంత ఆలస్యం జరుగుతుంది.

ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులని వెంటనే పూర్తి చేసి ఇకనుండి వచ్చే దరఖాస్తులను తప్పకుండా పెళ్లి రోజుకే అందించేవిధంగా ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తూ, చర్చలో పాల్గొన్న సభ్యులందరికీ, చర్చలో మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: 27.12.2016, మంగళవారం ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం కావడానికి సభను వాయిదా వేయడమైనది.

(The House, then adjourned at 1.25p.m. to meet again at 10.00 a.m. on Tuesday, 27th December, 2016)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**